



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్ రెడ్డి

ప్రశ్నించే వారిని ఎన్నుకుందాం...

- సిఐటియు సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగుల సమస్యలపై చట్టసభల్లో గళమెత్తే వారిని ఎన్నుకోవాలని సిఐటియు సీనియర్ నాయకులు కె.ప్రభాకర్ రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు కోరారు. శుక్రవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో ప్రజా సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పిడిఎఫ్ బలపరుస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా అవగాహన కల్పించాలని తెలిపారు. రూరల్, అర్బన్ ప్రాంతాల్లో వార్డుల వారీగా ఓటర్లను గుర్తించి కలవాలని సూచించారు. ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా అర్హులైన వారిని ఎన్నుకునేలా చైతన్య పరుస్తూ ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పట్టభద్రుల ఓటర్లు తప్పనిసరిగా ఓటును వినియోగించుకునేలా శ్రద్ధ చూపాలని కోరారు. సమాజం పట్ల అవగాహన ఉండి, ప్రజా సమస్యలు తెలుసుకుని, పరిష్కార దిశగా కృషి చేసే పోతుల నాగరాజు లాంటి వ్యక్తిని చట్టసభలకు పంపాల్సిన ఆవశ్యకత పట్టభద్రులకు ఉందని తెలిపారు. ఏడాదికి ఒక్క మారు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను భర్తీ చేసే దిశగా చర్యలు తీసుకుంటామని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట మార్చారని విమర్శించారు. ఉద్యోగాల కోసం యువత ఎదురుచూస్తున్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. సచివాలయ వ్యవస్థ ద్వారా సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నా ఆచరణలో సాధ్యం కాని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడంలో ఎంపీలు విఫలమయ్యారని విమర్శించారు. రాయలసీమలో వెనకబడిన కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతాభివృద్ధికి ఎలాంటి నిధులూ ఇవ్వని పాలకులకు ఈ ఓటుతోనే బుద్ధి చెప్పాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. మాయ మాటలు నమ్మకుండా నిజాయితీగా వ్యవహరించాలని ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటర్లను కోరారు. నాయకులు లక్ష్మణ్, లింగన్న, గోపాల్, తిప్పన, వీరారెడ్డి, వీరేష్, తిక్కప్ప, రామాంజనేయులు, వెంకటేష్, నాగరాజు, శ్రీనివాసులు ఉన్నారు.

పట్టుతప్పితే అంతే..!

- ప్రమాదకరంగా వలస ప్రయాణాలు - పొట్టకూటి కోసం తప్పని తిప్పలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

జిల్లా నుంచి సాగుతున్న వలస ప్రయాణాలు ప్రమాదకరంగా మారుతున్నాయి. సొంత గూటిని వదిలి పట్టణాలకు, నగరాలకు తరలుతున్న వారు ప్రమాదకరంగా వాహనాల్లో సామర్థ్యాన్ని మించి ప్రయాణం చేస్తున్నారు. దానికి తోడు ప్రయాణాలన్నీ రాత్రివేళ్లే జరుగుతుండటంతో ప్రమాదాల బారిన పడే అవకాశాలు మరింత పెరుగుతున్నాయి...

కరోనా లాక్‌డౌన్ నేపథ్యంలో వలస కూలీలు నానా ఇబ్బందులూ పడి సొంతూర్లకు చేరుకున్నారు. ఎమ్మిగనూరు మండలం కలగట్లకు చెందిన కొందరు ముంబైలో, గుజరాత్‌లో చిక్కుకుని కొంత కాలినడకన, కొంత వాహనాల సాయంతో సొంతూర్లకు చేరుకున్నారు. దాదాపు ఇతర ప్రాంతాల్లోని 40వేల మంది ప్రభుత్వం ప్రత్యేక బస్సుల్లో స్వగ్రామాలకు చేర్చింది. ఇప్పుడు కూడా ప్రమాదమని తెలిసినా కూడా సామర్థ్యానికి మించి లారీలు, బొలేరే గూడ్స్ వాహనం, ఐషర్ వంటి వాహనాల్లో రాత్రి పూట ప్రయాణాలు సాగిస్తున్నారు. జిల్లాలోని కోసిగి, హోళగుంద, ఎమ్మిగనూరు, కౌతాళం, పెద్దకడబూరు, ఆదోని, ఆలూరు మండలాల నుంచి వలసలు ఈ ఏడాది కూడా కొనసాగాయి. ఇప్పటి వరకూ దాదాపు 40 వేల మంది వరకూ పట్టణాలకు వెళ్లిపోయారు.కోసిగి, ఎమ్మిగనూరు, హోళగుంద మండలాల నుంచే వలసలు ఎక్కువగా ఉన్నాయి. హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు, సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాలకు పత్తి విడిపించే పనుల కోసం, బెంగళూరులో సిమెంట్ పనికి, గుంటూరులో మిర్చి పనికి, ముంబైలో చిన్న చిన్న వ్యాపారాలకు వెళ్లారు. ఉపాధి కూలీ గిట్టుబాటు కాకపోవడం, వ్యవసాయపనులు కూడా లేకపోవడంతో పట్టణాలకు తరలిపోయారు. పెద్దకడబూరు, ఆదోని, ఆలూరు నుంచి కూడా వలసలు ప్రారంభం అయ్యాయి. ఆ వలస ప్రయాణాలన్నీ దాదాపు ప్రమాదకరంగానే సాగుతున్నాయి. వాహనాల సామర్థ్యానికి మించి రాత్రి పూట ప్రయాణించడంతో గతంలోనూ పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. అలా ప్రమాదమని తెలిసినా గత్యంతరం లేక పొట్టకూటి కోసం వలస ప్రయాణాలు సాగిస్తున్నారు.



ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న వలస కూలీలు (ఫైల్)



ఉన్నతాధికారులకు నివేదించాం



వలసల నివారణ కోసం గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. స్థానికంగా సహజ వనరులు గుర్తించాలని, అక్కడే కూలీలకు పనులు కల్పించాలని అధికారులకు సూచిస్తున్నాం. వలసలు ఎక్కువగా వెళ్లే గ్రామాల్లో పర్యటించాం. అక్కడి పరిస్థితులను ఉన్నతాధికారులకు నివేదించాం.

- అభిషేక్ కుమార్, ఆదోని సబ్ కలెక్టర్.

కొన్ని ప్రమాదాలు ఇలా..

- 2020లో తెలంగాణ రాష్ట్రం వనపర్తి సమీపంలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు వలస కూలీలు ప్రాణాలు కోల్పోయారు.
- ఆస్పరి మండలం పెద్దహోతూరు చెందిన వలస కూలీలు వలస వెళ్లి తిరిగి వస్తుండగా లారీ బోల్తా పడి ఇద్దరు మృతి చెందారు. పది మందికిపైగా గాయాలయ్యాయి.
- 2020లో కోసిగి మండలం పల్లెపాడు గ్రామానికి చెందిన బాలుడు , పార్లపల్లెకు చెందిన వ్యక్తి , మరికొందరు బొలెరో వాహ ంలో వెళుతుండగా బోల్తా పడి ఇద్దరు చనిపోయారు. ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి.
- 2021 జూన్‌లో కౌతాళం మండలం హాల్వి గ్రామానికి చెందిన ఉసేని బెంగళూరుకు వలస వెళ్తుండగా అనంతపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయారు.
- 2021 అక్టోబర్‌లో తెలంగాణ రాష్ట్రం కొత్తకోట వద్ద ట్రాక్టర్ బోల్తా పడటంతో ఆదోని, కౌతాళం మండలాలకు చెందిన ఇద్దరు వలస కూలీలు మృత్యువాత పడ్డారు. ఎనిమిది మందికి గాయాలయ్యాయి.

శనగ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

- ఏపి రైతు సంఘం

ప్రజాశక్తి-వెల్దుర్తి

వెల్దుర్తి మండల కేంద్రంలో వెంటనే పప్పుశనగ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మండలంలో శనగ సుమారుగా రెండు వేల ఎకరాల్లో సాగు చేశారు. పంట దిగుబడి చాలా తక్కువగా వచ్చిందని, అకాల వర్షాల వల్ల ముందుగా వేసిన పప్పుశనగ దెబ్బతిన్న ఫలితంగా పంట సక్రమంగా రాలేదన్నారు. తర్వాత వేసిన పంట మాత్రం తక్కువ దిగుబడితో వచ్చిందన్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ లో వేసిన పంటలు కూడా దెబ్బతిని రైతులు దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నా రన్నారు. మిరప, మొక్కజొన్న, ఉల్లి, పత్తి తదితర పంటలు బాగా దెబ్బతిన్నాయన్నారు. పెట్టిన పెట్టుబడి లు కూడా రాక రైతులు అయోమయంలో ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో పప్పు శనగ పంటకు క్వింటాలుకు రూ.6500 తక్కువ కాకుండా ఇవ్వాలని ప్రభుత్వాన్ని రామకృష్ణ డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రంలో అవకతవకలు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులు తెచ్చిన శనగలను రకరకాల పేర్లతో వెనక్కు పంపి అక్కడే దళారీలను ఏర్పాటు చేసుకొని తక్కువ ధరకు కొనుగోలు చేసే పరిస్థితి ఉందన్నారు. ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా గట్టి చర్యలు తీసుకొని మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

పదిలో ఉత్తమ ఫలితాలు పొందేనా..?

- విద్యార్థులకు అందని విజయ దీపిక - డిఎంఎస్ ద్వారా నిధుల కేటాయింపు - నిధులు విడుదల కాకపోతే ముద్రణకు నోచని పుస్తకాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పదో తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ఉన్నతాధికారుల సమావేశంలో కలెక్టర్ పి.కోటేశ్వరరావు చేసిన వ్యాఖ్యలివి. కర్నూలు జిల్లాలో గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు పిలుపునిచ్చారు. అందుకు తగ్గ చర్యలు మాత్రం విద్యాశాఖ అధికారులు తీసుకున్నా నామ మాత్రంగానే ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థులకు ప్రత్యేకంగా విజయ దీపిక పుస్తకాలను అందజేస్తారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నుండి విద్యార్థులకు ముద్రణకు నిధులను కేటాయించేవారు. ఇప్పటివరకు నిధులు కేటాయించకపోవడంతో పుస్తకాలు ముద్రణకు నోచుకోలేదు. విద్యార్థులకు విజయదీపిక పుస్తకాలు అందనప్పుడు ఉత్తమ ఫలితాలు సాధించడం ఎలా సాధ్యమవుతుందని విద్యావేత్తలు అభిప్రాయం చేస్తున్నారు. కర్నూలు జిల్లాలో ఈ ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను 31,766 మంది విద్యార్థులు రాయనున్నారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు దాదాపుగా 22,791 మందికి పైగా ఉన్నారు. 8975 మంది ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉన్నారు. ప్రైవేటు పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యా సంవత్సరం ఆరంభం నుంచి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతుంటాయి. విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆయా సబ్జెక్టుల వారిగా టెస్టులను నిర్వహిస్తూ వారిలో సామర్థ్యాన్ని మరింత పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటాయి. విద్యార్థులకు ప్రత్యేకంగా మోడల్ పేపర్స్ కూడా సంబంధిత పాఠశాల యాజమాన్యాల అందజేస్తారు. ఆయా సబ్జెక్టుల వారిగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులను కూడా నిర్వహిస్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రం కేవలం కామన్ పరీక్షల విధానాన్ని అమలు చేస్తారు. వార్షిక పరీక్షలు ముందుగా కేవలం ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహిస్తారు. ప్రతి విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా విజయ దీపిక పుస్తకాలను అందజేస్తారు. ఈ పుస్తకాలను ఆయా సబ్జెక్టులలో నిపుణులైన ఉపాధ్యాయులతో తయారు చేస్తారు. ఈ పుస్తకాలకు ముద్రణకు అవసరమయ్యే నిధులను జిల్లా కలెక్టర్ తన పరిధిలో ఉన్నటువంటి డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ద్వారా నిధులను కేటాయిస్తారు. ఈ నిధులను వినియోగించి విజయ దీపిక పుస్తకాలను ముద్రించి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తారు. అయితే ఏడాది ఇప్పటివరకు విజయ దీపిక పుస్తకాల ముద్రణకు నిధులు విడుదల చేయాలని విద్యాశాఖ జిల్లా కలెక్టర్‌కు నివేదించారు. అయితే ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ ఈ పుస్తకాల ముద్రణకు అవసరమయ్యే నిధుల విడుదలకు సంబంధించిన ఫైలు ఆమోదముద్ర వేసుకోలేదని సమాచారం. ఈ ఏడాది విద్యార్థులకు మాత్రం విజయ దీపిక పుస్తకాలు అందడం కష్టతరమే. వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్నప్పటికీ విద్యార్థులకు ఇప్పటివరకు ఈపుస్తకాలను పంపిణీ చేయలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఏ విధంగా ఉత్తమ ఫలితాలను సాధిస్తారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

ముగ్గురి నామినేషన్లకు ఆమోదముద్ర

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉమ్మడి కర్నూలు జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన ముగ్గురి నామినేషన్ పత్రాలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ పరిశీలన చేసి ఆమోదముద్ర వేశారు. మరో స్వతంత్ర అభ్యర్థి కుమ్మరి శ్రీనివాసులు నామినేషన్ తిరస్కరించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ భవనంలో అభ్యర్థులను నామినేషన్ల పరిశీలన ప్రక్రియ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు ఎంఎం నాయక్‌తో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామసుందర్ రెడ్డి అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. ఇందులో వైసిపి తరపున డాక్టర్ మధుసూదన్ స్వతంత్ర అభ్యర్థులుగా నర్ల మోహన్ రెడ్డి, భూమా వెంకట వేణుగోపాల్ రెడ్డి అభ్యర్థుల నామినేషన్లను ఆమోదముద్ర వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ వి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఛాయాచిత్రాలను ఆవిష్కరిస్తున్న పత్తిఓబులయ్య, కెంగారమోహన్ తదితరులు


ఆనందాల హరివిల్లే బాలోత్సవం : పత్తిఓబులయ్య

ప్రజాశక్తి -కర్నూలు కల్చరల్

చిన్నారుల సందడి..ఆటపాటల మేళవింపు..విభిన్న నృత్యాల పులకరింత వెరసి అబ్బురపరిచే ఆనందాల హరివిల్లే బాలోత్సవమని టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు నంది అవార్డు గ్రహీత పత్తిఓబులయ్య అన్నారు. శుక్రవారం ఉదయం తన చాంబర్లో బాలోత్సవం-2023 ఛాయాచిత్రాలను ఆవిష్కరించారు. ఒత్తిడికి దూరమై ఉల్లాసానికి దగ్గరై పిల్లలకు సంతోషాలను పంచే బాలోత్సవం వేడుకల్లో అందరూ పాలుపంచుకోవాలని కోరారు. కర్నూలు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు ఈ బాలోత్సవంలో పాల్గొంటున్నారన్నారు. దాదాపు వెయ్యి నుండి 1500 మంది ఈ ఉత్సవాల్లో వివిద పోటీల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించనున్నారన్నారు. ఈనెల 27,28తేదీలలో ఇండస్ (మాంటిస్సోరి)పాఠశాలలో బాలోత్సవాలు నిర్వహించనున్నామని, వీటిని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం ప్రధానకార్యదర్శి జెఎన్. శేషయ్య, కన్వీనర్ కెంగార మోహన్ కమిటీ సభ్యులు హేమంత్ కుమార్ , ఈశ్వరయ్య, నవీన్ పాటియాదవ్‌లు పాల్గొన్నారు,

అనారోగ్యంతో సర్పంచి ఎల్లిభాయి మృతి

ప్రజాశక్తి-తుగ్గలి



తుగ్గలి మండలం ఎల్లమ్మ గుట్ట తండా సర్పంచి ఎల్లిభాయి (70) అనారోగ్యంతో శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారు. గత కొంత కాలం నుండి అనారోగ్యానికి గురికావడంతో ఆమె కర్నూలులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల వైసిపి నాయకులు తుగ్గలి మోహన్ రెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి , మాజీ సర్పంచి సునీత, మాజీ జడ్‌పిటిసి నారాయణ నాయక్, జడ్‌పిటిసి పులికొండ నాయక్, పార్టీ మండల కన్వీనర్ జిట్టా నగేష్ ,సచివాలయం మండల కన్వీనర్ హనుమంతు, సర్పంచుల సంఘం మండల కమిటీ అధ్యక్షులు రాంపల్లి మణీంద్ర, ఎంపిటిసి ఆదిలక్ష్మి, వైస్ ఎంపిపి ఎర్ర నాగప్ప తదితరులు సంతాపం తెలిపారు.

బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పోరాటం : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం అవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి నారాయణ, నగర కార్యదర్శి టి.రాముడు కోరారు. శుక్రవారం కర్నూలు కలెక్టరేట్ ముందు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ ధర్నా చేశారు. ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం.రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ధర్నా లో డి గౌస్ దేశాయ్, కెవి.నారాయణ టి రాముడు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలు, దళితులు, రైతులపై దాడులు పెరిగాయన్నారు. కార్మిక హక్కులు కాలరాయబడ్డాయని, నిరుద్యోగం పెరగడానికి కారణమయిందన్నారు. ఉపాధి కల్పన నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం ఫిబ్రవరి 22నుంచి 28 వరకు ప్రచార ఆందోళన కార్యక్రమానికి పిలుపునిచ్చిందన్నారు. మోడీ ప్రభుత్వం ఆదాని, అంబానీ సేవలో తరించుకుపోయి దేశాన్ని దివాళా తీస్తుందన్నారు. రూ. లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని కొల్లగొట్టిన ఆదానిపై ఈడి దాడులు చేయలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను యథేచ్ఛగా అదాని, అంబానీలకు కట్టబెడుతున్నాడని వారు విమర్శించారు. కేవలం ఎనిమిదేళ్ల కాలంలోనే ప్రపంచంలోనే రెండవ స్థానానికి ఎగబాకెలా ఆదాని ఆస్తులు పెంచడం కోసం మాత్రమే నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాడని విమర్శించారు. గుజరాత్‌లో 2002లో జరిగిన అల్లర్లపై మోడీ బండారాన్ని బయటపెట్టిన బిబిసి న్యూస్ ఛానల్ పై దాడులు చేయడం దుర్మార్గమన్నారు. హిండెన్ బర్గ్ సంస్థ ఆదాని బండారాన్ని బయటపెట్టినా నేటి వరకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పలేదన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానన్న మోడీ ఏ ఒక్క పోస్టు భర్తీ చేయకుండా ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టే చర్యలు చేపట్టారన్నారు. రాష్ట్రాల మధ్య నీటి తగాదాలు పెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఈ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు అంజిబాబు, నగేష్ నగర నాయకులు సాయిబాబా, నర్సింలు, విజయ్ సుధాకరప్ప షరీఫ్ అబ్దుల్లా పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.ఐదు లక్షలు ఇవ్వాలి : సిపిఐ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : జగనన్న ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని సిపిఐ పోరుబాటలో భాగంగా మార్చి రెండవ తేదీ విజయవాడలో జరుగు మహా ధర్నాను జయప్రదం చేసేందుకు వేలాదిగా తరలి రావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మార్చి 3న జరుగు మహాధర్నాకు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ఏ ఒక్క ఇల్లు నిర్మించి ఇవ్వలేదని, కేవలం ఒకటి, ఒకటిన్నర సెంట్లు స్థలాలు ఇచ్చి రూ.1,80,000లు ఇంటి నిర్మాణానికి ఇచ్చి ఇల్లు నిర్మించుకోమంటే ఎవరు ముందుకు రావడం లేదన్నారు. గృహ నిర్మాణానికి కావలసిన ఇసుక, ఇనుము, సిమెంటురేట్లు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్యుడు ఇల్లు నిర్మించుకో లేక చేతులెత్తేసారన్నారు. కర్నూలులో పదివేల టిట్కో గహాలు పూర్తి అయినప్పటికీ వాటిని లబ్ధిదారులకు ఇవ్వడం లేదని విమర్శించారు. డిపాజిట్లు కట్టిన లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 35 లక్షల మందికి సంబంధించిన సమస్యగా గుర్తించాలన్నారు. అర్హులందరూ మార్చి 2న జరుగు మహా ధర్నాకు భారీగా తరలిరావాలన్నారు. జగన్ నానా గడ్డి కరిచి రాజకీయ లబ్ధి కోసం అన్ని నాకే కావాలనే స్థితికి చేరారని అన్నారు. వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులు ఏకగ్రీవం చేయాలని వైసిపి గుండాలను కాపలా పెట్టి అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా చేస్తున్నాడని ఆరోపించారు. మారు వేషాల్లో వెళ్లి నామినేషన్లు వేసే పరిస్థితి నెలకొందన్నారు. నామినేషన్లు పూర్తికాకముందే గిఫ్టులు ఇస్తున్నారని చెప్పారు. తనకు అనుకూలంగా వ్యవహరించని ఎన్నికల అధికారులను బదిలీ చేస్తున్నారని, వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డిలను పెట్టి ప్రచారం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని పాతి పెడుతున్నారన్నారు. విద్యావంతులు టీచర్స్ గ్రాడ్యుయేట్స్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను ఓడించాలని కోరారు. మార్చి 3న విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు.

ఎన్నికల నియమాలను పాటించాలి : డిఎస్‌పి



ప్రజాశక్తి-పత్తికొండ

ప్రస్తుతం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల నియమాలని తప్పనిసరిగా పాటించాలని పత్తికొండ డిఎస్‌పి శ్రీనివాసులు కోరారు. శుక్రవారం డిఎస్‌పి శ్రీనివాసులు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉద్దేశపూరితంగా రెచ్చగొట్టి, ఒకరిని ఇబ్బంది పెట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన, ఒకరిని కించపరిచే విధంగా మాట్లాడిన వారిపైన ఎన్నికల నియమావళి ఉల్లంఘన కింద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాలి. రాజకీయ నాయకులు కార్యకర్తలు అందరూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి అందరు సహకరించాలని కోరారు.


ఆవాజ్ జిల్లా 2వ మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్ : ఆవాజ్ జిల్లా రెండవ మహాసభ ఈనెల 26న ఆదివారం కర్నూలు నగరంలోని కార్మిక కర్షక భవన్లో ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఆవాజ్ జిల్లాకార్యదర్శి ఎస్ఎ.సుభాన్ శుక్రవారం ప్రజాశక్తికి తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హైదరాబాద్ హైకోర్టు న్యాయవాది డాక్టర్. మహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ ఘోరి, మాజీ ఎమ్మెల్యే, ఆవాజ్ వ్యవస్థాపకులు జనాబ్ ఎంఎ. గఫూర్, భారత్ ఆగ్రో ఏజెన్సీ ప్రొప్రైటర్ జనాబ్ వాహీద్ హుస్సేన్, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ. చిస్తీ, ఆవాజ్ ముఖ్య సలహాదారు డి. గౌస్ దేశాయ్ పాల్గొంటున్నారని తెలిపారు. కర్నూలు జిల్లా ముస్లింల జనాభా 7,09,735 ఉందని, చెప్పారు. జిల్లాలో జీవనాధారమైన పరిశ్రమలు లేవని, అసంఘటిత రంగమైన భవన నిర్మాణ రంగం, రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు, మెకానిక్‌లు, గ్యారేజీలు, పంచర్ బంకులు, షాపులు, షాపింగ్ మాల్స్‌లో వర్కర్లుగా, చిన్న చిన్న టీ హోటల్లు, బేకరీలలో వర్కర్లుగా పని చేస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని చెప్పారు. పల్లెల్లో వ్యవసాయ వత్తులు సీజనల్ వర్కర్లుగా వలస జీవులుగా బతుకు బండి లాగుతున్నార అన్నారు. కర్నూలు జిల్లాలో సెక్యులర్ శక్తులను, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలను, వ్యక్తులను శక్తులను ఐక్యం పరిచి మైనారిటీల పరిస్థితులు మెరుగు కోసం చర్చించే ఈ మహాసభలో అధిక సంఖ్యలో మైనార్టీలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

ఎస్ఎస్ఎ ఎపిసిగా డాక్టర్ కె.వేణుగోపాల్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా డాక్టర్ కె.వేణుగోపాల్ ను తిరిగి యధావిధిగా కొనసాగించేందుకు సమగ్ర శిక్ష అభియాన్ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇటీవలనే ఆయన కర్నూలు నగరంలోని బికాంప్‌లో ఉన్న ఐఎఎస్ఇ కళాశాల ప్రిన్సిపల్ గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డికి అదనపు బాధ్యతలను అప్పగించారు. జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు విన్నపం మేరకు రాష్ట్ర ఉన్నత అధికారులు ఆయన బదిలీ నిలిపివేస్తూ ఇక్కడ కొనసాగిస్తూ ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు తెలిసింది.

ఆర్ ఆర్ ఆస్పత్రిలో న్యూరో సేవలు ప్రారంభం



న్యూరో సేవలను ప్రారంభిస్తున్న బాలమద్దయ్య

కర్నూలు హాస్పిటల్ : కర్నూలు నగరంలోని ఆర్ఆర్ హాస్పిటల్‌లో న్యూరాలజీ సేవలను డాక్టర్ బిజి.రోహిత్ ప్రారంభించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు ఉత్తమమైన ఆరోగ్య సదుపాయాలను తీసుకెళ్లి, అవసరమైన ప్రతి ఒక్కరికీ చికిత్స అందించనున్నామన్నారు. తలనొప్పి, పార్శపు నొప్పి మెడనొప్పి, వెన్ను నొప్పి, నరాల బలహీనత తిమ్మిర్లు, వణుకు, ఫిట్స్, మూర్చ, కాళ్లల్లో మంటలు, తలతిరగడం, బ్రెయిన్ ట్యూమర్, పక్షవాతం, కండరాల జబ్బులు, మూతి వంకర, మాట కోల్పోవడం, వెన్నుపూస సమస్యలు, మెదడులో రక్తం గడ్డకట్టుట స్పర్శను కోల్పోవడం వంటి వాటికి వైద్య సేవలు అందుబాటులో కలవన్నారు. ఈ కార్యక్రమానికి సెయి ంట్ జోన్స్ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్, న్యూరాలజీ హెచ్ఒడి డాక్టర్ రఘు నందన్ నడిగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్ఆర్ హాస్పిటల్ స్థాప కులు, జనరల్ సర్జన్ డాక్టర్ బిజి.బాలమద్దయ్య, జనరల్ సర్జన్ డాక్టర్ బిజి.రాహుల్ పాల్గొన్నారు.

ధాన్యాన్ని తక్కువ ధరలకు అమ్ముకోవద్దు

- పత్తికొండ ఆర్‌డిఒ మోహన్ దాస్

ప్రజాశక్తి - చిప్పగిరి


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఆర్‌డిఒ మోహన్ దాస్

రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని నకిలీ వ్యాపారులకు, బ్రోకర్లకు అమ్ముకోవద్దని పత్తికొండ ఆర్‌డిఒ మోహన్‌దాస్, తహశీల్దార్ లక్ష్మీనారాయణ సూచించారు. శుక్రవారం రామదుర్గం గ్రామంలో సర్పంచి రోహిణి, రెవెన్యూ కార్యదర్శి మల్లికార్జున ఆధ్వర్యంలో ఆర్‌డిఒ మోహన్ దాస్, తహశీల్దార్ లక్ష్మీనారాయణ ప్రభుత్వం స్వీకరిస్తున్న ధరలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ధాన్యాన్ని పండించిన ప్రతి రైతూ రైతు భరోసా కేంద్రాల్లో ఈకేవైసీ, ఈ-క్రాపు చేయించుకుంటే ధాన్యాన్ని ప్రభుత్వం ధరలకు అమ్ముకోవడానికి ఆస్కారం ఉందని తెలిపారు. సీడ్ జొన్నలు ప్రభుత్వం ధర రూ.2970 ఉందని, రైతులు అమ్మిన రెండు రోజులకే వారి ఖాతాలకు డబ్బులను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అగ్రికల్చర్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం ఆందోళన

ప్రజాశక్తి - దేవనకొండ


ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

మండలంలోని పి.కోటకొండ గ్రామంలో తాగునీటి కోసం రైతు సంఘం, సిఐటియు, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రామస్తులు శుక్రవారం గ్రామ సచివాలయం ముందు ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు సూరి, మాబాష, ఓంకార్ మాట్లాడారు. గ్రామంలోని జంబులయ్య వీధిలో తాగునీటి కుళాయిలు లేక ఆ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాగునీటి కోసం ఇతర కాలనీల్లోకి పరుగులు తీసి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అందుకు స్పందించిన సర్పంచి తిమ్మక్క, పంచాయతీ కార్యదర్శి సుంకన్న మాట్లాడుతూ... వారంలో తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేస్తామని నిరసనదారులకు తెలపడంతో ఆందోళన విరమింపజేశారు. మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దోమలు వృద్ధి చెందకుండా చర్యలు

- డిప్యూటీ డిఎంహెచ్ఒ సత్యవతి

ప్రజాశక్తి - ఆదోని


సూచనలిస్తున్న డిప్యూటీ డిఎంహెచ్ఒ సత్యవతి

దోమకాటు వల్ల సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సత్యవతి సూచించారు. శుక్రవారం పట్టణంలోని శివశంకర్ నగర్‌లో డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. డయేరియా, అతిసార, మలేరియా, టైఫాయిడ్ వంటి భయంకరమైన వ్యాధులు దోమ కాటు వల్ల సోకుతాయని తెలిపారు. వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి తొట్లు, డ్రమ్ములు, పూల కుండీలలో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా తరచుగా శుభ్రం చేయడం వల్ల దోమల గుడ్లు నశిస్తాయన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. హెల్త్ సిబ్బంది మంజునాథ, ప్రమీల ఉన్నారు.

'టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి'

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి బలపరిచిన భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిడిపి నాయకులు మాబు కొండయ్య చౌదరి, రంగస్వామి గౌడ్, కటారి రాజేంద్ర కోరారు. శుక్రవారం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.


ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

భానుడి భగభగ...

- ఫిబ్రవరిలోనే పెరిగిన ఉష్ణోగ్రతలు
- బయటకు వెళ్లడానికి భయపడుతున్న ప్రజలు



ప్రజాశక్తి - హొళగుంద

ఫిబ్రవరి నెల ముగియక ముందే భానుడు భగభగమంటూ సెగలు పుట్టిస్తున్నాడు. ఎండలు దంచి కొడుతుండడంతో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయి. బయటకు వెళ్లడానికి కూడా ప్రజలు భయపడుతున్నారు. ఉదయం 8 గంటల నుంచి భానుడి ప్రతాపం మొదలవుతుంది. గత మూడేళ్లలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఎండలు ఫిబ్రవరి నెలలోనే పెరిగిపోవడంతో మార్చి, ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. రేపటి నుంచి మరింత ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఆర్థికంగా బలపడిన కుటుంబాలు ఎండ తాకిడిని తట్టుకోలేక ఇంటి దగ్గర ఉన్నా గడిచిపోతుంది. చిన్న పరిశ్రమల కార్మికులు, ఉపాధి హామీ పనులకు వెళ్లే గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు నెలకొన్నాయి. చిన్న పరిశ్రమల యాజమాన్యం, ఉపాధి హామీ అధికారులు ఎండ వేడి నుంచి కార్మికులను, కూలీలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తాగునీరు, నీడ అవసరం

వేసవి కాలం మొదలైందంటే ప్రతి ఒక్కరికీ తాగునీరు, ఎండ వేడిని తట్టుకోవడానికి నీడ అవసరం. ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించే ప్రదేశంలో కచ్చితంగా చలువ పందిళ్లు ఏర్పాటు చేసి, తాగునీటిని అందుబాటులో ఉంచాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు. అలాగే ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల దగ్గర తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాల్సిన బాధ్యత ఆయా శాఖల యాజమాన్యంపై ఉంది.

చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

గ్రామీణ, మండల, పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా జనసంచారం ఉండే ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో ఆయా శాఖల అధికారులు చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేశారు. ఈ ఏడాది కూడా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రతినిధులు, అధికారులు చలివేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


ప్రచారం నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ఎమ్మెల్సీగా పోతుల నాగరాజును గెలిపించాలి

- డివైఎఫ్ఐ, రైతు సంఘం, సిఐటియు ప్రచారం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మెల్సీగా పోతుల నాగరాజును గెలిపించాలని రైతు సంఘం మండల కార్యదర్శి హనుమంతు, సిఐటియు మండల నాయకులు రాముడు, డివైఎఫ్ఐ పట్టణ నాయకులు రవి, అశోక్ కోరారు. శుక్రవారం పట్టణంలోని 1, 2, 7, 8, 9, 10, 24వ సచివాలయంలో ఉన్న ఓట్లరు కలిసి ఓటును అభ్యర్థించారు. ఉపాధ్యాయులు, వామపక్ష పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు, బీసీ సంక్షేమ సంఘాలు బలపరుస్తున్న పోతుల నాగరాజుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

మంత్రి సోదరుని భార్య మృతి

ప్రజాశక్తి-ఆలూరు



రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ సోదరుడు, వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణ స్వామి భార్య త్రివేణి (40) శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారు. శనివారం ఆలూరులోని వ్యవసాయ క్షేత్రంలో ఆమె అంత్యక్రియలు జరుగుతాయని మంత్రి కుటుంబ సభ్యులు తెలిపారు. త్రివేణి మృతి పట్ల పార్టీలకు అతీతంగా రాజకీయ పార్టీల నేతలు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

శ్మశాన స్థలాన్ని ఆక్రమించిన శాంతిరాజుపై చర్యలు తీసుకోవాలి

- గ్రామస్తుల విన్నపం

ప్రజాశక్తి - నందవరం

మండలంలోని సజీవపురంలో శ్మశాన స్థలాన్ని ఆక్రమించుకున్న తలారి శాంతి రాజుపై శాఖ పరమైన చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని సజీవపురం గ్రామస్తులు స్వామిదాసు, షడ్రక్, లాజర్ కోరారు. శుక్రవారం వారు తహశీల్దార్ నిత్యానంద రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమ తాతల కాలం నుంచి పెద్దకొత్తిలి పంచాయతీ సజీవపురం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 89/ఎలో 7.62 ఎకరాలు భూమి ఉండేదని తెలిపారు. కరోనా సమయంలో ఆ భూమిని విఆర్ఒ రమేష్‌తో కుమ్మక్కై తలారి శాంతిరాజు పేరుపై భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని తన భార్య కాంతమ్మపై దాని విక్రయంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని చెప్పారు. వాస్తవంగా ఆ భూమిని క్రీస్తు సంఘానికి రాసి ఇచ్చారని, అది తెలిసి తప్పొప్పులపై తిరిగి కొంతభూమిని రిజిస్ట్రేషన్ చేయించారని తెలిపారు. మిగతా 2 ఎకరాల 12 సెంట్ల పేరు పైనే ఉంచుకున్నారని చెప్పారు. ఒకవేళ ఆ భూమి తలారి శాంతి రాజుకు చెందినట్లయితే, ఆ భూమిలో తమ తాతల భాగం ఉందని, దానిని నాలుగు భాగాలుగా చేయాలని కోరారు. లేకపోతే ఆ భూమి శ్మశానానికి మాత్రమే చెందేలా చూడాలని తహశీల్దార్‌ను కోరారు. డబ్బులకు కక్కుర్తి పడి ఆ భూమిని ఆన్‌లైన్ చేసిన విఆర్ఒ, ఆర్ఐలపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


మాట్లాడుతున్న బాధితులు


డిప్యూటీ తహశీల్దార్‌కు విన్నతి పత్రం ఇస్తున్న న్యాయవాదులు

న్యాయవాదులపై దాడులను నియంత్రించాలి

- డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి

ప్రజాశక్తి-ఆలూరు

న్యాయవాదులపై జరుగుతున్న దాడులను నియంత్రించాలని బార్ అసోసియేషన్ నాయకులు రవి డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో న్యాయవాది నాగేందర్‌పై దాడికి నిరసనగా శుక్రవారం ఆలూరులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను నియంత్రించి న్యాయవాదులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. న్యాయవాదులు వాయుజీవోత్తమ రావు, లక్ష్మీకాంత్, కృష్ణ కుమార్, రంగప్ప, మాధవశంకర్, యుగంధర్, విజయ్ రాజ్, ప్రసాద్ రావు, వీరేష్, షాకీర్ పాల్గొన్నారు.

28న మండల సర్వసభ్య సమావేశం

- ఎంపిడిఒ అల్లాబకాష్

ప్రజాశక్తి-ఆలూరు

ఈనెల 28న స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఆలూరు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ అల్లాబకాష్ శుక్రవారం తెలిపారు. ఎంపిపి రంగమ్మ అధ్యక్షతన నిర్వహిస్తున్న సమావేశానికి సర్పంచులు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు తప్పక హాజరు కావాలని కోరారు.

మరో దేవాలయంలో చోరీ

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళం పోలీసు స్టేషన్ పరిధిలోని మరో దేవాలయంలో చోరీ జరిగిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. మండలంలోని హాల్విలో ఉన్న రామక్కమ్మ దేవాలయంలో, కుంబాలనూర్‌లోని మారమ్మ దేవాలయంలో హుండీలో నగదు చోరీకి గురైన సంఘటన మరువక ముందే మరో దేవాలయంలో చోరీ జరిగింది. కుంబాలనూర్ గ్రామంలోని జడే మల్లయ్య దేవాలయంలో గుర్తు తెలియని దుండగులు తాళాలు పగులగొట్టి కొంత నగదుతో పాటు 30 తులాలకు పైగా వెండి వస్తువులు దొంగలించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ విషయం పోలీసులకు సమాచారం అందించడంతో గ్రామానికి చేరుకుని పరిశీలించారు. శుక్రవారం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ... చోరీలకు పాల్పడుతున్న వారిని వెంటనే పట్టుకుంటామన్నారు.


జడే మల్లయ్య దేవాలయంలో చోరీ

నిరుద్యోగ యువతకు అండగా ఉంటాం

- టిడిపి నాయకులు

ప్రజాశక్తి - నందవరం

నిరుద్యోగ యువతకు టిడిపి అండగా ఉంటుందని నాయకులు తెలిపారు. శుక్రవారం టిడిపి మండల కార్యాలయంలో నాయకులందరూ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్, టిడిపి మండల క్లస్టర్ ఇన్‌ఛార్జీలు కాశీం వలీ, గోపాల్, యూనిట్ ఇన్‌ఛార్జీలు చిన్న రాముడు, నాగరాజు, ఐటిడిపి అధ్యక్షులు కురువ వీరేష్, టిడిపి సీనియర్ నాయకులు, ఎల్ఎల్‌సి మాజీ డైరెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడారు. నిరుద్యోగ యువత సమస్యలను చట్టసభల్లో వినిపించేందుకే టిడిపి తరపున పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని నిలబెట్టినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాను సరి చూసినట్లు చెప్పారు. చట్టసభల్లో నిరుద్యోగుల సమస్యలను వినిపించేందుకు, నిజాయితీగా పని చేసే రాంగోపాల్ రెడ్డికి మండలంలో అత్యధిక మెజారిటీ తీసుకొచ్చేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని కోరారు. అందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలన్నారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దావీదు, టిడిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పెద్ద రాముడు, సి.చంద్రశేఖర్, ఆనంద్ రాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు



వైభవంగా జోడు రథోత్సవం

ప్రజాశక్తి - హాలహర్వి

మండలంలోని గూళ్యం గ్రామంలో వెలసిన శ్రీశరణ గాదిలింగేశ్వర స్వామి, సిద్ధేశ్వర స్వామి రథోత్సవం భక్తుల సమక్షంలో వైభవంగా సాగింది. శుక్రవారం ఉదయం నుంచి గూళ్యం గ్రామస్తులు, భక్తులు పూజలు నిర్వహించారు. ఇలాంటి జోడు రథోత్సవాలు ఎక్కడా జరగవు. ఈ రథోత్సవాన్ని తిలకించడానికి ఆంధ్ర నుంచే కాక కర్ణాటక ప్రాంతం నుంచి కూడా భక్తులు వేల సంఖ్యలో తరలివస్తారు. గూళ్యం గ్రామస్తుల ఆధ్వర్యంలో భక్తులు ప్రసాదాలను అందుకున్నారు. ముఖ్య నేతలు వచ్చి పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా ఎస్ఐ విజయ్ కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఇంటర్ మానేసిన విద్యార్థులకు మంచి అవకాశం : ప్రిన్సిపల్

ప్రజాశక్తి - చిప్పగిరి

ఇంటర్ చదువుతూ మధ్యలో మానేసిన విద్యార్థులకు ప్రభుత్వం సార్వత్రిక విద్యాపీఠం వారు ఎపిఒఎస్ఎస్ ద్వారా ఇంటర్మీడియట్ విద్యను కొనసాగించడానికి అవకాశం కల్పించిందని ప్రభుత్వం కళాశాల ప్రిన్సిపల్ సుబ్రమణ్యం తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శుక్రవారం కళాశాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దరఖాస్తు చేసుకోవడానికి ఎపిఒఎస్ఎస్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని ప్రింట్ అవుట్‌ను జూనియర్ కళాశాలలో సమర్పించాలని చెప్పారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 27 చివరి తేదీ అని తెలిపారు. ఆసక్తి విద్యార్థులు విద్యాసంవత్సరం వృథా కాకుండా ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేయాలని కోరారు.

మతసామరస్యానికి ప్రతీక...

- గంజిహళ్లి బడే సాహెబ్ దర్గా - నేటి నుంచి ఉరుసు ఉత్సవాలు - లక్షలాదిగా తరలి రానున్న భక్తులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల మండలం గంజిహళ్లి గ్రామంలో మతసామరస్యానికి ప్రతీకగా వెలసిన శ్రీగంజిహళ్లి బడే సాహెబ్ స్వాముల వారి 329వ ఉరుసు మహోత్సవాలు శనివారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్నాయి. 25న గంధం, 26న ఉరుసు మహోత్సవం, 27న జియారత్ కార్యక్రమంతో ఉత్సవాలు ముగుస్తాయని దర్గా వంశపారంపర్య పీఠాధిపతులు సయ్యద్ చిన్న ముద్గోల్, మాబు సాబ్, ఇమామ్ సాబ్, హుస్సేన్ సాబ్, దర్గా ధర్మకర్త కుబేర రెడ్డి, దర్గా సొసైటీ సభ్యులు షేక్ మహబూబ్ బాషా, బడే సాహెబ్ తెలిపారు. ఈ ఉరుసుకు జిల్లా నలుమూలల నుంచే కాక తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కూడా లక్షలాదిమంది భక్తులు తరలివస్తారు. కులమతాలకు అతీతంగా బడేసాహెబ్ స్వామి ప్రజల్లో మతసామరస్యాన్ని నెలకొల్పారని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు.

బడే సాహెబ్ స్వామి చరిత్ర

కడప జిల్లా పొదలకందుకూరు గ్రామానికి చెందిన జిందే సాహెబ్, బీయమ్మల రెండో సంతానం బడే సాహెబ్. తెర్నేకల్ గ్రామానికి వలస వచ్చి కొండ మాధవస్వామి స్వప్నికాదేశాను సారం గంజిహళ్లి గ్రామం చేరుకొని గ్రామ పట్వారి నాగిరెడ్డి సూచనపై గ్రామంలో ముల్లాగిరి నిర్వహిస్తూ జీవనం చేశారు. చిన్నతనం నుంచే బడే సాహెబ్ ఆధ్యాత్మిక చింతనతో పలు ప్రదేశాలను సందర్శించి గద్వాల తిమ్మ గురుడు స్వాముల దగ్గర శిష్యరికం చేశారు. ఒకే సమయంలో పలువురికి కనిపించడం, పలువురు రైతుల పొలాల్లో ఒకేరోజు పనిచేయడం దేశంలోని పుణ్యక్షేత్రాలను కూర్చున్న చోటు నుంచే మహిమతో చూపే వారని గ్రామ పెద్దలు చెబుతారు.


శ్రీగంజిహళ్లి బడే సాహెబ్ దర్గా

కట్టుబాటు తప్పని గ్రామస్తులు

బడే సాహెబ్ ఆజ్ఞ మేరకు గ్రామంలో గ్రామస్తులు కొన్ని కట్టుబాట్లను పాటిస్తారు. ఇక్కడ గ్రామంలో పాలు, పెరుగు అమ్మ రాదు. ఉచితంగానే అందజేయాలి. గ్రామ పరిధిలో చెరుకు పండించరాదు. పశుగ్రాసం ఎవరూ తగలబెట్టరాదు. గోవధ నిషేధం. ఈ కట్టుబాట్లను తమ తాత, ముత్తాతల నుంచి నేటి వరకు పాటిస్తామని గ్రామస్తులు పేర్కొంటున్నారు.


బడే సాహెబ్ స్వామి జీవ సమాధి

అన్ని ఏర్పాట్లు పూర్తి



ఉరుసు ఉత్సవాలకు భారీ సంఖ్యలో తరలివచ్చే భక్తులు, గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు దర్గా డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు, ఎలక్ట్రికల్ డిఇ సయ్యద్ చిన్న ముద్గోల్, సొసైటీ సభ్యులు మహబూబ్ బాషా, బడే సాహెబ్ తెలిపారు. రవాణా సమస్యలు తలెత్తకుండా ఎమ్మిగనూరు నుంచి ఆర్‌టిసి డిపో అదనపు బస్సులను ఏర్పాటు చేశారని చెప్పారు. నీటి ఎద్దడి తలెత్తకుండా అదనపు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తామని అన్నారు. గ్రామంలో ఎలాంటి వ్యాధులూ, ఆరోగ్య సమస్యలూ తలెత్తకుండా ప్రభుత్వ వైద్య సిబ్బంది సహకారంతో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యుత్ అధికారుల సహకారంతో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి అమావాస్యతో పాటు ప్రతి గురువారం దర్గాలో ఉచిత అన్నదానం, గ్రామంలో ఆరోగ్య శిబిరాల ఏర్పాటు లాంటి కార్యక్రమాలను దర్గా డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో చేపడుతున్నామని తెలిపారు.

భారీ బందోబస్తు ఏర్పాటు

- ఎస్ఐ తిమ్మారెడ్డి



ఉరుసు సందర్భంగా భారీ సంఖ్యలో తరలివచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా భారీ భద్రత ఏర్పాట్లు చేసినట్లు గోనెగండ్ల ఎస్ఐ ఎం.తిమ్మారెడ్డి తెలిపారు. 120 మంది అదనపు పోలీసులు, ఇద్దరు సిఐలు, 9 మంది ఎస్ఐలతో బందోబస్తు నిర్వహిస్తున్నామని చెప్పారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిని ముందస్తుగా అరెస్టు చేయడంతో పాటు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశామని అన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

- బిజెపి నాయకులు రామస్వామి

ప్రజాశక్తి - కౌతాళం

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రామస్వామి కోరారు. శుక్రవారం కౌతాళంలో జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్రను గెలిపించాలని కోరారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరూ కృషి చేయాలని తెలిపారు. జిల్లా నాయకులు గోపాలకృష్ణ, కౌతాళం, కోసిగి మండల కన్వీనర్లు వెంకన్న, రాముడు, ప్రధాన కార్యదర్శి రామచంద్ర పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రామస్వామి


ఆడశిశువు మృతదేహాన్ని చూపుతున్న స్థానికులు

ఆదోనిలో కర్కషం

- చెత్తకుప్పలో ఆడ శిశువు మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - ఆదోని

పుత్రుడి మీద వ్యామోహం, ఆడబిడ్డ గొంతునొక్కుతోంది. ఓ వైపు ఆడ పిల్లల సంఖ్య తగ్గుతోందని గగ్గోలు పెడుతుంటే అప్పుడే పుట్టిన బిడ్డలను చంపేస్తున్నారు. ఇలాంటి కర్కష ఘాతుకం ఆదోని పట్టణంలో చోటు చేసుకుంది. శుక్రవారం షరాఫ్ బాజార్‌లోని ఓ చెత్తకుప్పలో ఆడ శిశువు మృతదేహం లభ్యమైంది. ప్రసవం కాగానే ఆడ బిడ్డ అని తెలిసి ఈ దుశ్చర్యకు పాల్పడి ఉండవచ్చని స్థానికులు పేర్కొంటున్నారు. చెత్తకుప్పలో పుట్టిన పసిపాప మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. మున్సిపల్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు స్వాధీనం చేసుకున్నారు.

టిబి లక్షణాలు, నివారణపై అవగాహన

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని 27వ వార్డు పిఎన్ రోడ్ మ్యాక్ సెంటర్‌లో సచివాలయ ఎఎన్ఎంలు, ఆశాలు, ప్రజలకు టిబి లక్షణాలు, నివారణ చర్యలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిహెచ్ఎస్ బాబురాజు మాట్లాడారు. రెండు వారాలకు మించి దగ్గు, దగ్గులో రక్తపు చారలు, ఆకలి మందగించడం, బరువు తగ్గిపోవడం, ఉదయం, సాయంత్రం జ్వరం రావడం తదితర లక్షలుంటే అలాంటి వారు ఉదయం పూట గల్లా తీసి పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. టిబిగా నిర్ధారణ అయితే ఆరు నెలలకు సరిపడే మందులు ఉచితంగా ఇస్తూ పోషణ కోసం రూ.500 నగదు ఇస్తారన్నారు. టిబి నివారణకు పుట్టిన బిడ్డకు బిసిజి వేయించాలని సూచించారు. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు మోచేతిని అడ్డుపెట్టుకోవాలన్నారు. మాస్కులు ధరించాలని, మనిషికి, మనిషికి రెండు మీటర్ల దూరం పాటించాలని తెలిపారు. ఎక్కడ పడితే అక్కడ ఉమ్మి వేయరాదని, ఒక చోట గోతి తవ్వి పూడ్చాలని అవగాహన కల్పించారు. టిబిహెచ్‌వి సుబ్బమ్మబాయి, మ్యాక్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.





యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - చాగలమర్రి

స్థానిక బసవన్న కట్ట కాలనీలోని యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం కార్యాలయంలో వీడియోస్ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం కార్యాలయంలో మండల కమిటీని ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా వెన్నయ్య , అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా డెన్ని జాన్సన్, ఆర్థిక కార్యదర్శిగా యేసుదాసు, మహిళా కన్వీనర్గా విజయ, సహా అధ్యక్షులుగా కవిత, జిల్లా కౌన్సిలర్గా వెంకటేశ్వర్లు, గౌస్, హేమాద్రి , శంకర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు జాన్సన్ మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటుంది అన్నారు. సమస్యలపై నిరంతరం పోరాడుతుందన్నారు.



అప్రమత్తంగా రైల్వే గేట్లు దాటాలి

రైల్వే ఆర్పిఎఫ్ సి.ఐ సుబ్బయ్య

ప్రజాశక్తి-డోన్

రైల్వే గేట్లలో వెళ్ళేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని రైల్వే ఆర్పిఎఫ్ సిఐ సుబ్బయ్య సూచించారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాతపేట డోన్ నందు ప్రధానోపాధ్యాయులు జి పద్మావతమ్మ అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బయ్య మాట్లాడుతూ రైల్వే గేట్లలో ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.రైలులో ప్రయాణించేటప్పుడు,రైలు వెళ్లేటప్పుడు వాటి పైకి రాళ్ళు వేయడం,అలాగే దూరడం లాంటి కార్యక్రమాలు చేయవద్దని వాటి వల్ల ప్రాణాలకు నష్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాగరాజు,సీనియర్ ఉపాధ్యాయులు ఎం. వెంకటసుబ్బారెడ్డి,శివప్రసాద్,వెంకటేశ్వర్ గౌడ్, సుబ్బారెడ్డి, లక్ష్మయ్య, వెంకటరమణ,లక్ష్మీకాంత్ రెడ్డి సురేష్,సుభాన్ భాష,లీలావతమ్మ,అలిపిర మద్దిలేటి శివన్న భారతి, సంజీవరెడ్డి,రాఘవేంద్ర రామ్మూర్తి సుబ్బరాయుడు శ్రీనివాసులు, మధుసూదన్ రెడ్డి, ప్రసాదరావు,మహేష్ అల్లిపిర,తదితరులు పాల్గొన్నారు.



రైతులకు బోనస్ పంపిణీ చేస్తున్న మేనేజర్ శ్రీనివాసులు

పాడి రైతులకు బోనస్ పంపిణి

ప్రజాశక్తి - ఆత్మకూర్

మండలములోని అమలాపురం గ్రామములో శుక్రవారం విజయ డైయిరి పాడి రైతులకు బోనస్ పంపిణి చేశారు. ఈ సందర్భముగా ఆత్మకూరు బి ఎం సి సి మేనేజర్ వి.శ్రీనివాసులు మాట్లాడుతూ 2022 జనవరి 01 నుండి డిసెంబర్ 31 వ తేదీ వరకు పాలు పోసిన పాడి రైతులకు బోనస్గా లీటరు పాలకు రూ.2లు చొప్పున బోనస్ పంపిణి చేశామన్నారు. గ్రామానికి చెందిన పాల ఏజెంట్ యం.దివాకర్ రెడ్డి , పాడి రైతులు పాల్గొన్నారు .



భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు :ఎంఇఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

మధ్యాహ్న భోజన పథనంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంఇఒ సుభాన్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని తూర్పు వనుములపాడు గ్రామంలోని ఎంపిపి పాఠశాలను ఎంఇఒ తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఎంఇఒ మాట్లాడారు. మెను ప్రకారం నాణ్యతతో పౌష్టికాహారం విద్యార్థులకు పెట్టలన్నారు. భోజనాని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల రికార్డులను, విద్యార్థుల హాజరు శాతాన్ని తనిఖీ చేశారు.

నూతన పైపు లైన్ పనులను పరిశీలించిన కౌన్సిలర్ నాయబ్

ప్రజాశక్తి - నందికొట్కూరు



మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో శుక్రవారం నూతన మంచినీటి పైపులైన్ పనులను వార్డు కౌన్సిలర్ నాయబ్ శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా నాయబ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ హాయంలో మంచి నీటి కోసం వేసిన చిన్న పైపుల ద్వారా నీరు తక్కువగా వస్తుండడంతో,ఈ సమస్యను కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించగా నూతన నాలుగు ఇంచుల పైపు లైన్ మంజూరు కావడం జరిగిందని, 7వ వార్డులో నీటి కొరతను,సమస్యను తీర్చడమే నా ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా శాప్ చైర్మన్,యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డును అభివృద్ధి చేస్తానని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఓల్డ్ బి.ఎస్.ఆర్ టీమ్ సమివుల్లా,లడ్డు, జావిద్,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి అహోబిలేశుడి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో నేటి నుండి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయి. అహోబిలం మఠం 46వ జీయర్ శ్రీవన్ శఠగోప రంగనాథ యతీంద్ర మహదేశికన్ స్వామి ఆధ్వర్యంలో ఎగువ, దిగువ అహోబిలాల్లో ఈనెల 25 నుండి మార్చి 8వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు (12 రోజులపాటు) జరగనున్నాయి. ఎగువ అహెూబిలంలో ఈనెల 25న శనివారం సాయంత్రం ఎగువ అహెూబిలంలో అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 7న సాయంత్రం ద్వాదశరాధనం, పుష్పయాగం, రాత్రి గరుడసేవ, ధ్వజ అవరోహణంతో ఎగువ అహెూబిలంలో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈనెల 26న ఆదివారం దిగువ అహెూబిలంలో అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై 8న చక్రవారి తీర్థ స్నానం ధ్వజ అవరోహణం కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

9వ నుండి 3 రోజుల పాటు తెప్పోత్సవాలు

ఈనెల 25 నుండి మార్చి నెల 8 వరకు జరిగిన బ్రహ్మోత్సవాలలో అలసిన స్వామి అమ్మవార్లకు 9 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు మూడు రోజులపాటు తెప్పోత్సవ కార్యక్రమాలు వైభవంగా జరుగుతాయి. ఈ తెప్పోత్సవాలను దిగువ అహెూబిలం ఆలయం సమీపంలో ఉన్న కోనేరులో మూడు రోజులు పాటు ఉత్సవమూర్తుల శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ఆలయ నిర్వాహకులు అహెూబిల మఠం 46 వ పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి ఆధ్వర్యంలో కోనేరు జలాలలో బోటులో విహరింపజేస్తారు.



కల్యాణం జయప్రదం చేయండి



ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని వాసవీ డిగ్రీ,జూనియర్ కళాశాల ఆవరణలో ఈనెల 25న నిర్వహించే శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని మండల ప్రజలంతా కలసి జయప్రదం చేయాలని కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, సభ్యులు. కైపానరసింహశాస్త్రి, నాగభూషణం కోరారు. స్థానిక కళాశాలలో కల్యాణం జరిగే ప్రదేశంలో శుక్రవారం వారు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేడు నిర్వహించే కల్యాణానికి వచ్చే భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాహనాలు నిలిపేందుకు డిగ్రీ కళాశాల ప్రాంగణం ఏర్పాటు చేశామన్నారు. జూనియర్ కళాశాల ఆవరణలో కల్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం కల్యాణ విగ్రహాలను స్థానిక ఏకశిల పదునెట్టాంబడి అయ్యప్ప ఆలయం నుంచి సాంస్కృతిక కార్యక్రమాలతో స్థానిక కళాశాలకు చేరుకుని కల్యాణం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు జయదేవ రెడ్డి, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రియదర్శిని పాఠశాలపై హెచ్ఆర్సికి ఫిర్యాదు

బనగానపల్లె : పట్టణంలోని ప్రియదర్శిని ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలపై ఓ ఉపాధ్యాయురాలు మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని ప్రియదర్శిని ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 20 సంవత్సరాల నుండి ప్రైమరీ సెక్షన్లో ఉపాధ్యాయురాలుగా అంకితభావం తో పని చేస్తున్నానని ఎలాంటి కారణం లేకుండా తనను తొలగించి, వేధింపులకు గురి చేస్తున్నారని ఉపాధ్యాయురాలు మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. 20 సంవత్సరాల నుండి విద్యార్థుల నుండి కానీ వారి తల్లిదండ్రుల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేకపోయినా ఆ కారణంగా తొలగించి తన ఒరిజినల్ సర్టిఫికెట్లు నివ్వకుండా నా అంతకు నేనే మానుకున్నానని వ్రాసివ్వాలని వేధింపులకు గురి చేస్తున్నట్లు మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేశారు. 700 రూపాయల నుండి పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేశానని ప్రస్తుతం 6000 వేతనం ఇస్తూ 400 పిఎఫ్ కింద జమ చేశారని తెలిపారు. తన పావిడెంట్ ఫండ్, ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇప్పించి ఆ కారణంగానే తనం తొలగించి మానసిక వేదనకు గురి చేస్తున్న పాఠశాల యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్ను కోరారు.

అహోబిలం చేరుకున్న పారువేట ఉత్సవ పల్లకి

పల్లకి మోసిన ఎమ్మెల్యే గంగుల

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధికి పారువేట ఉత్సవ పల్లకి శుక్రవారం తెల్లవారుజామున చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి ఉత్సవ పల్లకి వద్దకు చేరుకుని పల్లకిని బోయిలతో పాటు మోశారు. ఉత్సవ పల్లకికి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ శాఖ నంద్యాల ఏడీఈ రవికాంత్ చౌదరి, ఆళ్లగడ్డ ఏఈ. కంబగిరి పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ పల్లకిని మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకొని వచ్చారు. అక్కడ పూజలు నిర్వహించిన అనంతరం ఆలయంలో వేదమంత్రాల నడుమ 108 కలశాలతో ఉత్సవమూర్తులను అభిషేకించి స్వామివారి ఎదుట సుదర్శన హెూమం నిర్వహించారు. ఉత్సవ పల్లకి మూడు మండలాల్లో 45 రోజుల పాటు 33 గ్రామాలలో పర్యటించింది. సాయంత్రం ఉత్సవమూర్తి విగ్రహాలు జ్వాలా నరసింహస్వామి



ఎగువ అహోబిల క్షేత్రం చేరుకున్నాయి.

సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీల నిరసన

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

తమ సమస్యలు పరిష్కారం చేయాలంటూ ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ ఆధ్వర్యంలో అంగన్వాడీలు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ముందు నిరసన దీక్షకు కూర్చున్నారు. ఈ దీక్షకు ముఖ్యఅతిథిగా ఎఐటియుసి నంద్యాల జిల్లా కార్యదర్శి సుంకయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాలకృష్ణ తదితరులు హాజరై మాట్లాడారు. అంగన్వాడీలు అడుగుతున్నటువంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి నెరవేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, సిఎం పాదయాత్రలో ఇచ్చినటువంటి హామీని అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ల కింద చేర్చాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలనే 11 డిమాండ్లతో ఈ నిరసన దీక్షలు చేపట్టినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ నాయకులు వసుంధర దేవి, చంద్రకళ, ఇందు, అసానమ్మ, గోవిందమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.





విజయవంతంగా స్క్రీనింగ్ క్యాంపు

కుష్టి వ్యాధిగ్రస్తులను పరీక్షిస్తున్న డాక్టర్ బాలాజీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కుష్ఠ వ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండ మందులు వాడితే కుష్ఠ వ్యాధిని అరికట్టావచ్చని జిల్లా కుష్ఠ ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ బాలాజీ తెలిపారు. శుక్రవారం జిల్లా కుష్ఠ ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ బాలాజీ అధ్యక్షతన నంద్యాల పట్టణంలోని హరిజనవాడ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డెమెన్ ఫౌండేషన్ ఇండియా ట్రస్ట్ వారి సహకారంతో జిల్లాలో కుష్ఠ వ్యాధి సోకి అంగవైకల్యం ఏర్పడిన వారికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికీ డిఎఫ్ఐటీ ఆసుపత్రి నెల్లూరు నందు రీ కంస్ట్రక్షన్ సర్జరీ చేయడం కోసం స్రీనింగ్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా.బాలాజీ మాట్లాడుతూ కుష్ఠ వ్యాధి సోకిన వారు సకాలంలో గుర్తించు కొని మందులు తినక పోవడం వల్ల వ్యాధి ముదిరి నరాలకు సోకడంతో అంగవైకల్యం ఏర్పడుతుందన్నారు. వ్యాధి సోకినవారు ప్రాథమిక దశ లోనే మందులు వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సభ డిఎఫ్ఐటి సిబ్బంది ఎస్. సతీష్, ప్రోగ్రాం మేనేజర్, పీటర్ ఫిజియోథెరపిస్ట్ టీ.విజయకుమార్, పారామెడికల్ ఆఫీసర్ వై.గంగాధర్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, టీ . చంద్రశేఖర్ రెడ్డి, డీపీఎంఒ ఇతర వైద్య సిబ్బంది పాల్కొన్నారు.



పోరాటయోధుడు చదువుల రామయ్య

ప్రజాశక్తి - నంద్యాల

భూ పోరాట యోధుడు చదువుల రామయ్య అని సిపిఐ నాయకులు అన్నారు. రామయ్య 31వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షత వహించగా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా ఫకృద్దీన్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహయ కార్యదర్శి జీ.సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏ. సుబ్బరాయుడు, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛను హరించే హక్కు ప్రభుత్వానికి లేదు

- మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ షకీల్ అహ్మద్

ప్రజాశక్తి - నందికొట్కూరు



పత్రికా స్వేచ్ఛను హరించే అర్హత ప్రభుత్వానికి లేదని, ప్రముఖ వార్త పత్రిక పత్రాలను కాల్చడం దారుణమైన సంఘటనని తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ షకిల్ అహ్మద్ మండిపడ్డారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ భరత రాజ్యాంగం జర్నలిజం ద్వారా మాట్లాడే స్వేచ్ఛ, అమలు చేసి స్వేచ్ఛ కల్పించదన్నారు. కానీ నేడు వైసిపి ప్రభుత్వం దుశ్చర్యాలకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తే వార్తాపత్రికలను కాల్చడం ఎంతవరకు సమంజసమని, ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ సెల్ సంయుక్త కార్యదర్శి రసూల్ ఖాన్ పాల్గొన్నారు.

ప్రచారం విభాగం జిల్లా అధ్యక్షులుగా పేరం సత్యనారాయణరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలం కొలిమిగుండ్ల గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు పేరం సత్యనారాయణ రెడ్డికి నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి ప్రచార విభాగం జిల్లా అధ్యక్షులు పదవి వరించింది. శుక్రవారం జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఎర్రబోతుల కార్యాలయం నందు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు లాయర్ మహేశ్వర్ రెడ్డి వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి.ఈ సందర్భంగాపేరం సత్యనారాయణరెడ్డి ని అభినందించారు ఈ సందర్భంగా పేరం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ నాకు నంద్యాల జిల్లా బాధ్యతలు అప్పగించినటువంటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి అదేవిధంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డికి గారికి కతజ్ఞతలు తెలియజేశారు.నామీద ఎంతో నమ్మకంతో ఇచ్చిన పదవిని సద్వినియోగం చేసుకుంటూ పార్టీకి ఉపయోగిస్తానని అంతేకాకుండా వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కలవటాల తిమ్మారెడ్డి మండల ఉపాధ్యక్షుడు ఎస్ వి కష్ణారెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు



పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిలను గెలిపించండి

ప్రజాశక్తి బేతంచెర్ల

ఉపాధ్యాయ పట్టణ సమస్యలపై పోరాడే అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం నాయకులు ఎల్లయ్య సిపిఐ మండల కార్యదర్శి వై భార్గవ్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పట్టణ కార్యదర్శి ఉపాధ్యక్షులు ఉదయ్ పట్టబద్రుల ఓటు హక్కు కలిగిన అభ్యర్థులను కోరారు. బేతంచర్ల పట్టణంలోని ప్రైవేట్ కాలేజీలు, విద్యాసంస్థల్లో ఓటు హక్కు కలిగిన అభ్యర్థులను అభ్యర్థిస్తూ పట్టణంలో ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరంతరము ఉద్యమించి అభ్యర్థులైన ఉపాధ్యాయ అభ్యర్థి ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డిని, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు బి రామాంజనేయులు ప్రదీప్ విజయ్ శేషాద్రి శ్రీనివాసులు రాజు వెంకటరాముడు వెంకటరమణ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం



ప్రజాస్వామ్యాన్ని కాల రాస్తున్న పోలీస్ వ్యవస్థ : టిడిపి



నిరసన ప్రదర్శనలో ధర్మవరం సుబ్బారెడ్డి తదితరులు

-బుగ్గన చేతనైతే అధికారులను పక్కన పెట్టి డైరెక్టుగా తెల్చుకుందం రా...

-టిడిపి నేత ధర్మవరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-డోన్

పోలీసులు అరెస్టు చేసిన ఎంపిటిసిల, కౌన్సిలర్ల ఆచూకీ తెలపాలని డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి వారి కుటుంబ సభ్యులు , డోన్ నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలసి డోన్ పట్టణంలోని డిఎస్పి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. డోన్ నియోజకవర్గం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో అంబాపురం కె.శ్రీనివాసులు నామినేషన్ వేయడంలో ప్రపోజల్స్ గా ఉన్న తెలుగుదేశంపార్టీ సంబంధించిన కౌన్సిలర్లలను, ఎంపిటిసిలను గురువారం అర్ధరాత్రి సమయంలో పోలీసులు అరెస్ట్ చేసి తీసుకెళ్లారని, సంబంధించిన కౌన్సిలర్ల, ఎంపిటిసిలకు సంబంధించి ఇంతవరకు ఎటువంటి ఆచూకీ తెలియ లేదన్నారు. అందుకు నిరసనగా అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికల ఎమ్మెల్సీ నామినేషన్ వేసేందుకు ప్రతిపాదించిన వారిని ఆర్థిక శాఖ మంత్రి పోలీసులను ఉపయోగించుకొని మా తెలుగుదేశంపార్టీ కౌన్సిలర్లను ఎంపీటీసీలను దేశద్రోహుల మాదిరిగా నిన్నటి నుంచి అర్ధరాత్రి వారి ఇంటికి వెళ్లి సిఐ పిలుస్తున్నారని పోలీసులు ఆడవారిని ఇబ్బంది పెట్టి భర్తలను పిలుచుకపోవడం సిగ్గు చేటని అన్నారు. బిసిలకు పోటీ చేసే హక్కు లేదనట్టుగా ఒక బిసి సర్పంచి పోటి చేస్తే ఇంత దారుణంగా పోలీసులు అక్రమంగా ప్రతిపాందించిన వారిని భయభ్రాంతులకు గురి చేసి , చిత్రహింసలు పెట్టి వారి చేత బలవంతంగా తాము ప్రపోజల్స్ చేయలేదనే విధంగా చేయించి నామినేషన్ తిరస్కరించే విధంగా కుట్రలు పన్నారని అన్నారు. నాలుగు సంవత్సరాల కాలం నుండి పోలీసు వ్యవస్థ అధికార పార్టీ కి తొత్తులుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు.



ధర్మవరం సుబ్బారెడ్డి నాయకత్వంలో డిఎస్పికి వినతి ప్రత్రం అందజేస్తున్న దృశ్యం





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

కష్టాల కడలిలో చెంచులు

- అభివృద్ధికి ఆమడ దూరం
- శిథిలమైన గృహాలు - ఉపాధి పనులు కరువు
- అర్ధాకలితో అలమటిస్తున్న చెంచులు
- ఫలితమివ్వని ప్రత్యేక ఆధార్ కేంద్రాలు
- అప్‌డేట్‌కు నోచని రేషన్, ఆధార్ కార్డులు

కొత్తపల్లి మండలం నల్లమల అడవిలో నివసిస్తున్న చెంచులు కష్టాల కడలిలో జీవితాలను నెట్టుకొట్టుస్తున్నారు. అభివృద్ధికి అమడ దూరంలో ఉంటున్నారు. శిథిలమైన గృహాల మధ్యనే జీవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెంచులకు ఉపాధి పనులు కల్పించాలని ఆదేశాలు ఇచ్చినా అమలులో మాత్రం శూన్యం. అడవుల్లోకి వెళ్లి మూలికలు, ఆకులు, తేనే తదితర ఫలాలను సేకరించుకునేందుకు చెంచులను వెళ్లనీయకుండా అధికారులు నిబంధనల పేరుతో అడ్డుకుంటున్నారు. ఉపాధి కరువై అర్ధాకలితో అలమటిస్తున్నారు. రేషన్, ఆధార్ కార్డులు అప్‌డేట్ చేయాలని గూడెంలలో ప్రత్యేక ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసినా ఫలితం ఇవ్వడం లేదు.

ప్రజాశక్తి - కొత్తపల్లి

కొత్తపల్లి మండలంలో 10 చెంచుగూడెంలు ఉన్నాయి. చెంచు కుటుంబాలు మొత్తం 350 ఉన్నాయి. పురుషులు 827 మంది, స్త్రీలు 794 మొత్తం 1621 చెంచులు ఉన్నారు. కొత్తపల్లి మండల కేంద్రానికి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో పాత మాడుగుల చెంచుగూడెం ఉంది. ప్రస్తుతం మారుతున్న కాలానుగుణంగా ఎటుచూసినా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఈ గూడెం వాసులు మాత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నారు. దుర్భర స్థితిలో జీవన ప్రయాణం కొనసాగిస్తున్న పరిస్థితి నెలకొంది. గతంలో చెంచులు అడవుల్లోకి వెళ్లి మూలికలు, ఆకు, తేనే తదితర వాటిని సేకరించుకుని వాటిని అమ్ముకొని కుటుంబాలను పోషించుకునేవారు. ప్రస్తుతం అటవీ అధికారులు చెంచు గిరిజనులను నిబంధనల పేరుతో అడవుల్లోకి వెళ్ళనీయడం లేదు. దీంతో చెంచులకు ఉపాధి కరువై పూట గడవడం కష్టంగా మారింది. మరోవైపు గిరిజనుల కోసం ప్రభుత్వం ఉపాధి పనులు ప్రవేశపెట్టినప్పటికీ ఎక్కడ కూడా కల్పించని పరిస్థితి ఉంది. గూడెంలో నేటికీ ఉపాధి పనులు కల్పించడం లేదని గిరిజనులు పేర్కొంటున్నారు. అలాగే రాజకీయ పార్టీ నాయకులు కూడా ఆ చెంచు గిరిజనులను ఓట్ల కోసం పలకరించి ఆ తరువాత మళ్లీ వారిని కన్నెత్తి చూసిన పాపానా లేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే గృహాలు నిర్మించి ఇస్తామని హామీలు ఇస్తున్నారు తప్ప ఆచరణలో శూన్యం. ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన గృహాలు ప్రస్తుతం శిథిలమై కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. వర్షాకాలం వస్తే కారుతున్న గృహాల్లోనే ఒక ఇంటిలో రెండు మూడు కుటుంబాలు జీవించాల్సిన పరిస్థితి నెలకొంది. చెంచు గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఐటిడిఎ అధికారులు ఉన్నా గూడెం వైపు కన్నెత్తి చూడని పరిస్థితి ఉంది. చెంచులకు ఐటిడిఏ అధికారులు ఎవరో కూడా తెలియని పరిస్థితి ఉంది. విద్య, వైద్యం చెంచు గిరిజనులకు అందని ద్రాక్షనే. కనీసం ఆర్‌టిటి లాంటి పలు స్వచ్ఛంద సంస్థలు, దాతలు కూడా మా గూడెం వైపు రావడం లేదని పాత మాడుగుల చెంచుగూడెం గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజు సంగమేశ్వరం క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులతో పాటు అధికారులు వాహనాల్లో వెళ్తున్న సమయంలో గూడెం వైపు కనికరిస్తారేమోనని ఎదురుచూడడమే తప్ప ఎవరు కూడా మమ్మల్ని పట్టించుకోవడం లేదని గిరిజనులు వాపోతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ఆధార్, రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలన్న సంకల్పంతో చెంచుగూడెంలలో ప్రత్యేక ఆధార్ సెంటర్‌లను ఏర్పాటు చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం ఫలితం కనిపించడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు ఉపాధి చూపి ఆదుకోవాలని చెంచు గిరిజనులు కోరుతున్నారు.



రోడ్డు పక్కనే ఉన్న అభివృద్ధి లేని చెంచులు



శిథిలావస్థలో గృహాలు

ఉపాధి పనులు లేక పస్తులుంటున్నాం

వెంకటస్వామి, పాత మాడుగుల చెంచు గూడెం



చాలా రోజుల నుంచి మాకు ఉపాధి పనులు కల్పించడం లేదు. పనులు లేక పస్తులు ఉంటున్నాం. అలాగే నీటి సమస్య కూడా తీవ్రంగా ఉంది. ఆధార్, రేషన్ కార్డుల అప్డేట్ సమస్యఉంది. అనారోగ్యాల బారిన పడితే వైద్యం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. సంబంధిత జిల్లా అధికారులు స్పందించి మా గూడెంను అభివృద్ధి చేయాలి.

బిక్కుబిక్కుమంటూ జీవితం

- పెంటమ్మ, పాత మాడుగుల చెంచుగూడెం



శిథిలావస్థలో కూలేందుకు సిద్ధంగా ఉన్నా గృహాల్లో బిక్కు బిక్కు మంటూ జీవితం గడుపుతున్నాం. ఎప్పుడో నిర్మించిన గృహాల్లోనే జీవిస్తున్నాం. మా గూడెంకు నూతనంగా గృహాలు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలి. గృహాలు లేక సిసి రహదారులపైనే నిద్రిస్తున్నాం. వర్షాకాలం వస్తే బయట, ఇంట్లో తేడా లేకుండా గృహాలు కారుతున్నాయి. ఎప్పుడు కూలుతాయో తెలియడం లేదు. అధికారులు స్పందించి గృహాలు నిర్మించి ఇవ్వాలి.

అలంకార ప్రాయంగా ఐటిడిఎ అధికారులు

నరసింహ నాయక్, ఎపి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి



ఐటిడిఎ అధికారుల నిర్లక్ష్యంతో నేటికీ చెంచులు అభివద్ధికి నోచుకోవడం లేదు. కనీసం ఐటిడిఎ అధికారులకు మండలంలో ఎంతమంది ఏప పథకాలకు అర్హులనే సమాచారం కూడా ఉందో లేదో అర్థం కావడం లేదు. క్షేత్రస్థాయిలో చెంచులు పడుతున్న కష్టాలు పరిశీలన చేసి అభివృద్ధికి సహకరించాల్సిన అవసరం ఉంది. అలంకార ప్రాయంగానే ఐటీడీఏ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు తప్ప చెంచుల అభివృద్ధికి కృషి చేయడం లేదు. ఇప్పటికైనా చెంచుగూడెంలలో పర్యటించి సౌకర్యాలు కల్పించాలి.

పోలింగ్ ప్రక్రియపై పూర్తి స్థాయి శిక్షణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ పోలింగ్/సహాయ పోలింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌పై నిర్వహించిన మొదటి శిక్షణా తరగతుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి చిన్న పొరపాట్లకు తావివ్వకుండా పూర్తిస్థాయి శిక్షణ పొంది సమర్థవంతంగా నిర్వహించాలని పోలింగ్/సహాయ పోలింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో పట్టభద్రలకు సంబంధించి 61 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయులకు సంబంధించి 30 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఇందుకు సంబంధించి పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అనుమానాలు ఉన్న మాస్టర్ ట్రైనర్లచే సందేహాలను నివృత్తి చేసుకోవాల న్నారు. రెండు విడతల పాటు శిక్షణనిచ్చిన అంశాలపై మూడవ విడత శిక్షణలో పోలింగ్ ప్రక్రియపై టెస్టులు నిర్వహిస్తామని, ఇందుకు సంబంధించిన క్వశ్చన్యర్ తయారు చేయాలని డిఆర్డిఏ పిడిని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సీరియస్‌గా తీసుకొని బ్యాలెట్ బాక్స్, బ్యాలెట్ పేపర్, ఇతర పోలింగ్ మెటీరియల్‌తో పాటు సదరు పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన పొంది బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శక సూత్రాల బుక్లెట్లను క్షుణ్ణంగా చదివి ఆకళింపు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు వచ్చిన సంబంధిత అధికారులపై తీవ్ర కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎస్సార్బీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, మాస్టర్ ట్రైనర్ కామేశ్వరరావు, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలోనే సామాజిక న్యాయం

జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల



సామాజిక న్యాయాన్ని మాటల్లో కాదు చేతల్లో చూపించిన వ్యక్తి ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఎర్రబోతుల కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నంద్యాల జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు పేరం సత్యనారాయణరెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు లాయర్ మహేశ్వర్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు పాలనలో సమూచిత స్థానం కల్పించారన్నారు. వైసిపి నాయకులు కలవటాల తిమ్మారెడ్డి మండల ఉపాధ్యక్షుడు ఎస్ వి కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, టిసి వెంకట రాముడు, కోటపాడు రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్

సిజెఐ శ్రీశైల పర్యటనకు ఏర్పాట్లు సిద్ధం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధనుంజయ వై. చంద్రచూడ్ ఈ నెల 25, 26 తేదీలలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం శ్రీశైలం విచ్చేస్తున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లోలి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీశైల పర్యటన కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. నిశాంతిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ నెల 25, 26 తేదీలలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం శ్రీశైలం విచ్చేస్తున్న సందర్భంగా పటిష్ట ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సున్నిపెంట హెలిప్యాడ్ మైదానాన్ని సిద్ధం చేసి చుట్టూ బ్యారికేడింగ్ ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ స్ప్రింక్లింగ్ చేయాలని ఆర్ అండ్ బి, అగ్నిమాపకశాఖ అధికారులను ఆదేశించారు. కాన్వాయ్ వెంట 12 మంచి కండిషన్ గల వాహనాలను ఏర్పాటు చేయాలని జిల్లా రవాణా అధికారులను ఆదేశించారు. భ్రమరాంబా అతిథిగహంలో ప్రోటోకాల్ ప్రకారం అల్పాహారం, తేనీరు, భోజనం తదితర ఏర్పాట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. హెలిప్యాడ్ సమీపంలో మెడికల్ క్యాంప్, అంబులెన్స్ తో పాటు డాక్టర్లను అందుబాటులో ఉంచుకోవాలని డిఎం అండ్ హెచ్.ఓ, డిసిహెచ్ ఎస్, నంద్యాల సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి డ్యూటీ పాసులు మంజూరు చేయాలని ఆత్మకూరు ఆర్‌డిఓను కలెక్టర్ ఆదేశించారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ తో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హైకోర్టు న్యాయమూర్తులు, వివిధ జిల్లాల జడ్జిలు శ్రీశైలం వస్తున్న సందర్భంగా హెలిపాడ్ మొదలుకొని.. భ్రమరాంబ అతిథి గహం, శ్రీశైలం దేవస్థానము తదితర ప్రదేశాలలో ముమ్మర పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డిపిఓ, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓను ఆదేశించారు. హెలిప్యాడ్ సమీపంలో విఐపిలకు తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈని ఆదేశించారు. కాన్వాయ్‌లో ఉన్న వాహనాలకు, డ్యూటీ అధికారులకు ఆహారపదార్థాల పాకెట్లను అందజేయాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పుల్లయ్య, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, నంద్యాల,డోన్,ఆత్మకూరు ఆర్డీఓలు శ్రీనివాసులు, వెంకటరెడ్డి, ఎం. దాసు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ల ఊడిగానికే కేంద్ర బడ్జెట్



ధర్నా నుద్దేశించి మాట్లాడుతున్న సి పి ఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్

- బిజెపి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు
- పోలవరం ప్రాజెక్టు నిధులు కేటాయించాలి - కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి - నంద్యాల



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం నాగేశ్వర రావు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజావ్యతిరేక బడ్జెట్ అని, కార్పొరేట్లకు ఊడిగం చేసే విధంగా బడ్జెట్ ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ విమర్శించారు. శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో తాలూకా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నర్సింహులు, సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు, సిపిఎం నాయకులు గౌసు, లక్ష్మణు తదితరులు మాట్లాడుతూ రూ.45 లక్షల కోట్ల బడ్జెట్లో ప్రజలకు ఉపయోగపడేదిగా లేదన్నారు. కార్పొరేట్ల టాక్స్ తగ్గించి వారికి కేంద్రం లాభాలు చేకూర్చిందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను నిర్వీర్యం చేస్తూ 61 వేల కోట్లు ప్రభుత్వ రంగ సంస్థల వాటాలు అమ్మడం ద్వారా ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని వారన్నారు. నిరుద్యోగం పెరిగిపోతున్నటువంటి ఈ దశలో కొత్త ఉద్యోగాల ఊసే ఎత్తకుండా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు కూడా భర్తీకి బడ్జెట్లో చూపలేదని అన్నారు. రైతులకు రుణమాఫీ గాని, రైతులకు మద్దతు ధరలు గానీ ఈ బడ్జెట్లో ప్రకటించలేదని అన్నారు. మరోవైపు ఎరువుల పైన సబ్సిడీలు తగ్గించి రైతుల పైన భారం మోపారన్నారు. కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే క్రమంలో అధాని యొక్క అవినీతి హిండెన్ బర్గ్ నివేదిక ద్వారా బహిర్గతమైందన్నారు. కార్పొరేట్ల కోసం దేశ సంపదను లూటి చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్,శివ, విద్యార్థి సంఘం నాయకులు కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు : కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపికి 2024 ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు హెచ్చరించారు. శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి రైతు సంఘం నాయకుడు జేస్తరాజు అధ్యక్షతన కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా పటేల్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2023-24 బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం జాతీయ ప్రాజెక్టుకు నిధులు కేటాయింపు, అమరా వతికి, కడప స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన జిల్లాలకు నిధులు కేటాయించకుండా అన్యాయం చేశారని పేర్కొన్నారు. రాయలసీమకు అన్యాయం జరిగే విధంగా కర్ణాటక రాష్ట్రంలో అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణానికి రూ.5300 కోట్లు కేటాయించడం దారుణం అన్నారు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు మెతక వైఖరి కారణంగానే రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని వారు ఆరోపించారు. ఇప్పటికే వ్యవసాయ రంగం సంక్షోభంలోకి వెళ్లిందని వాటి మూలంగా రైతుల ఆత్మహత్యలు చేసుకుంటే ఆదుకోవాల్సిన మోడీ ప్రభుత్వం ఎరువుల సబ్సిడీ రూ.50 వేల కోట్లు తగ్గించడం, ధాన్య సేకరణకు రూ.77 కోట్లు కోత కోయడం విచార కరమన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు బడ్జెట్లో రూ.90000 కోట్లు తగ్గించారని వారు ఆరోపించారు. ఉపాధి హామీ చట్టాన్ని కుట్రలో భాగంగా బడ్జెట్లో రూ.30 వేల కోట్లకు కేంద్రం కోత విధించిందని తెలియజేశారు. మేకిన్ ఇండియా ద్వారా ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ బడ్జెట్లో నిధులు కేటాయించలేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు పి ఫకీరు సాహెబ్, టి ఓబులేష్, వెంకటేశ్వర్లు, రంగమ్మ, హుస్సేనమ్మ, సోడా బిబి, రామిరెడ్డి, లింగస్వామి, జయమ్మ, ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ కుమార్, ఆటో మునిస్వామి, హమాలి ఆటో కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోకుంటే

విజయ పాల డెయిరి ముట్టడి : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్



ప్రారంభ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అక్రమంగా తొలగించిన విజయ పాల డెయిరి కార్మికులను విధుల్లోకి తీసుకోకుంటే విజయ పాల డెయిరి కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వెన్న బాల వెంకట్, సిఐటియు జిల్లా కోశాధికారి ఎ.తిరుపతయ్య హెచ్చరించారు. గత ఆరు నెలలుగా శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే యాజమాన్యానికి, గాని జిల్లా లేబర్ అధికారులకు గాని, జిల్లా అధికారుల గాని ఏమాత్రం పట్టీ పట్టనట్లు వ్యవహరించడం హేమమైన చర్య అని అన్నారు. శుక్రవారం స్థానిక నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు విజయ పాల డెయిరిలోని అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని నాలుగవ రోజు నిరాహార దీక్షలను సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వెన్న. బాల వెంకట్, సిఐటియు జిల్లా కోశాధికారి అప్పపోగు. తిరుపతయ్య, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు బి. రామరాజు పూలదండలు వేసి దీక్ష శిభిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ఏమైనా గొంతెమ్మ కోరికలు ఏమి కోరడం లేదని గత 20 సంవత్సరాల నుండి డెయిర అభివృద్ధి కోసం పనిచేసిన కార్మికులను 9 మంది దళిత కార్మికులను అక్రమంగా తొలగించారన్నారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మిక హక్కులను కాల రాస్తున్నారని అన్నారు. విజయ పాల డెయిరి చైర్మన్ జగన్మోహన్ రెడ్డి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నాలుగవ రోజు నిరాహార దీక్ష కూర్చున్న సిఐటియు జిల్లా నాయకులు పాణ్యం మండల కార్యదర్శి భాస్కర్, పుల్లయ్య, రామ మద్దిలేటి వెంకటేశ్వర్లు, మద్దిలేటి, మధు, గోవిందు, సుబ్బన్న విజయ పాల డైరీ కార్మికులు నాగరాజు, బాలసుబ్బయ్య, ప్రసాదు, ఇస్సాకు, శేఖర్, కరుణాకర్, కలందర్, రవిశంకర్ లు కూర్చున్నారు.

ప్రశ్నించే గొంతులను శాసనమండలికి పంపించండి

ప్రచారంలో ప్రజా సంఘాలు

ప్రజాశక్తి - కొత్తపల్లి

సిపిఎం పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న పోతుల నాగరాజుకి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో ఉన్న కత్తి నరసింహారెడ్డికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, నిరుద్యోగులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రశ్నించే గొంతులను శాసనమండలికి పంపించాలని సిపిఎం నాయకులు ఎన్ స్వాములు, ఎస్ సంజీవరాయుడు, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు బొల్లు ప్రసాద్ బాబు యాదవ్ కోరారు. పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతుగా కొత్తపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టసభలలో అధికార ప్రతిపక్ష పార్టీ లు ఒకరికొకరు వ్యక్తిగత దూషణలు చేసుకోవడానికి సరిపోతుంది. రాష్ట్రంలో ఉన్న ప్రజల సమస్యలు చర్చించే నాధులే కరువయ్యారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకే పిడిఎఫ్ అభ్యర్థులు గెలిపించాలని వారు ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాసం నాయకులు ఏసన్న, దేవకుమార్, రైతు సంఘం నాయకులు జ్ఞాన సూర్యుడు, గోపాల్ పాల్గొన్నారు. **బనగానపల్లె :** ప్రశ్నించే గొంతుకను పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యతత ఓటు వేసి గెలిపించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సమైక్య జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం బనగానపల్లె పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ పిడిఎఫ్ ఎమ్మెల్సీ వలపరుస్తున్న పోతుల నాగరాజును గెలిపించాలని కోరారు. బీసీ సంఘం నాయకులు పాండురంగ యాదవ్ శ్రీనివాసులు అఖిలభారత యాదవ మహాసభ బనగానపల్లె నియోజకవర్గ కన్వీనర్ మద్దయ్య యాదవ్, మండల అధ్యక్షులు ఎర్రగుడి గణ మద్దిలేటి యాదవ్, నందవరం యాదవ అన్న సత్రం అధ్యక్షులు బాల వెంకటేశ్వర్లు యాదవ్, యాదవ సంఘం నాయకులు పిల్లి నాగయ్య యాదవ్, లింగాల కుమార స్వామి, కొంగని పవన్ కుమార్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు. తరువాయి 6పేజీలో ..






తనిఖీ నిర్వహిస్తున్న ఆర్టీవో సత్యనారాయణ రెడ్డి

వెలుగోడులో వాహనాల తనిఖీ

ప్రజాశక్తి - వెలుగోడు

వెలుగోడు వెల్దుర్తి రహదారిలో ఆత్మకూరు డివిజన్ ఆర్టీఓ సత్యనారాయణరెడ్డి వాహనాల తనిఖీ నిర్వహించారు. శుక్రవారం ఆయన ట్రాక్టర్లు, గూడ్స్ ల వాహనాలకు రూ.ఒక లక్ష 50 వేల జరిమానా విధించారని అన్నారు. ఇప్పటికే ఆత్మకూరు డివిజన్ ప్రాంతంలో 80 శాతం వరకు వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్, టాక్స్ చెల్లించకుండా తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. సరైన ధ్రువపత్రాలు లేక పోయినా, వాహనాల బకాయిలు ఉన్న వాహనాలు జరిమానా విధించక ముందే నిర్ణీత గడువులోగా చెల్లింపులు చేసుకోవాలని హెచ్చరించారు. ఈయన వెంట సిబ్బంది మహబూబ్ బాషా ఉన్నారు.

ఇకెవైసిని పూర్తి చేయండి : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రబీ పంట కాలానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న ఈకేవైసిని రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ టి.నిశాంతితో కలిసి జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి మోహన్ రావు, ఐరిగేషన్ ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖలు,ఏపీఎంఐపీ, మార్కెటింగ్, ఏపీఎంఐపీ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీ పంట కాలానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న ఈకేవైసి క్రాప్ బుకింగ్ ని సోమవారం నాటికి పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మార్క్ఫెడ్, మార్కెటింగ్ శాఖల ద్వారా రైతుల నుండి జొన్న, శెనగ పంటలను మద్దతు ధరపై కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎరువుల దుకాణాల్లో మండల వ్యవసాయ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి అధిక ధరలకు విక్రయించకుండా గరిష్ట ధరలకు మాత్రమే విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే ఎఫ్ సిఒ 1985 ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.




ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని సన్మానిస్తున్న రైతులు

వైఎస్ఆర్ జలకళ ఒక వరం : ఎమ్మెల్యే కాటసాని

ప్రజాశక్తి - బనగానపల్లె

వైయస్సార్ జలకళ సన్నకారు రైతులకు ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఫతేనగర్ కటికవానికుంట గ్రామాలకు చెందిన పలువురు రైతులు జలకళ పథకం ద్వారా తమ పొలాల్లో వ్యవసాయ బోర్లు వేసినందుకు కృతజ్ఞతగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డిని శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫతేనగర్ కటికవానికుంట గ్రామాలకు జలకళ పథకం ద్వారా 24 బోర్లు మంజూరు చేయడం జరిగిందని, 24 బోర్లలో నీరు సమృద్ధిగా పడటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో జలకల పథకం ద్వారా ఇప్పటికే 800 నుంచి 1000 బోర్లు రైతులకు వేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, కటికవానికుంట,ఫతే నగర్ గ్రామ వైసిపినాయకులు మల్లేష్ రెడ్డి, వేణుగోపాల్,నాగయ్య,బోయ మల్లేష్, బోయ ప్రతాప్,బోయ భూపాల్,మచ్చ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి : యుటిఎఫ్

డోన్ : పిడిఎఫ్ అభ్యర్థులనే గెలిపించాలని యూటీఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహుడు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వెంకటసుబ్బారెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్ఎస్ బాబు,డోన్ యూటీఎఫ్ శాఖ అధ్యక్షుడు రామ్మూర్తి లు కోరారు. శుక్రవారం డోన్ పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డోన్ యూటీఎఫ్ శాఖ అధ్యక్షుడు రామ్మూర్తి అధ్యక్షతన డోన్ మండల నూతన కౌన్సిల్ ఎన్నిక నిర్వహించారు. ఈ సమావేశంనకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహుడు,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వెంకట సుబ్బారెడ్డి,జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్ఎస్ బాబు లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం డోన్ మండల యూటీఎఫ్ శాఖ నూతన కౌన్సిల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎం.వెంకట సుబ్బారెడ్డి,పరిశీలకులు ఎస్ ఎస్ బాబు తెలిపారు.నూతన కౌన్సిల్ గౌరవ అధ్యక్షులు గా అబ్బయ్య,అధ్యక్షులుగా రామ్మూర్తి, సహాధ్యక్షులుగా మనోహర్,షంషాద్ బేగం,ప్రధాన కార్యదర్శి గా వెంకటేశ్వర్లు,మహిళా గోపాల్,ఆర్థిక కార్యదర్శిగా గ్రేసమ్మతో పాటు మండల కార్యదర్శులు,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాణిక్యం శెట్టి,ప్రసాద్ రెడ్డి,ప్యాపిలి మండల అధ్యక్షుడు బొజ్జన్న,లక్ష్మి కాంతరెడ్డి,రమేష్,రవిశేఖర్, మధుసూదన్ రెడ్డి,సురేష్, చంద్రమోహన్, రవికుమార్ రెడ్డి, సంజీవరాయుడు, సుబ్బారెడ్డి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


భ్యులతో ప్రమాణం చేయిస్తున్న ఎన్నికల అధికారి ఎం.వెంకట సుబ్బారెడ్డి


ఎమ్మెల్యే గంగుల లను ఘనంగా సన్మానించిన మందాల

నంద్యాల జిల్లా పంచాయతీ రాజ్ అధ్యక్షురాలిగా మందాల రాధిక శివారెడ్డి

ప్రజాశక్తి - శిరివెళ్ళ

మండల పరిధిలోని వీరారెడ్డి పల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ మందాల రాధిక శివారెడ్డి నంద్యాల జిల్లా పంచాయితీ రాజ్ అధ్యక్షులుగా ఎంపిక అయ్యారు. జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం పట్ల సర్పంచ్ మందాల రాధికా శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒక బోర్డు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం వీరారెడ్డి, పల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వినోద్ రెడ్డి సిరివెళ్ల సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర ఉపసర్పంచ్ బసాపురం ఎన్టీఆర్ వీరారెడ్డి పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కందుల మల్లేశ్వరి ప్రసాదరెడ్డి ఇతర పార్టీ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యాలయానికి తరలివెళ్లి ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిని పూలమాలలతో పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఆటో మోటార్ సైకిల్ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - బనగానపల్లె



మండలంలోని అప్పలాపురం గ్రామ సమీపంలో మోటార్ సైకిల్ ను ఆటో ఢీకొనడంతో ఒంగోలు జిల్లా అద్దంకి చెందిన రవికుమార్ (40) మృతి చెందినట్లు నందివర్గం ఎస్సై రామాంజనేయ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఒంగోలు జిల్లా అద్దంకి చెందిన రవికుమార్ మోటార్ సైకిల్ పై అనంతపురం కి వెళ్తుండగా మార్గమధ్యలో అప్పలాపురం టంగుటూరు మధ్యలో ఆటో ఢీకొనడంతో మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - పాములపాడు


మృతి చెందిన యన్నం తేజస్విని

మండలం మిట్ట కందల గ్రామానికి చెందిన యన్నం తేజస్విని (28) ఆత్మహత్య చేసుకున్నది. పాములపాడు ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల మేరకు ఇంట్లో కలహాల వలన అత్తమామలు మందలించారు. తేజస్విని శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో చున్నితో ఫ్యానుకు ఉరివేసుకొంది. గమనించిన భర్త సురేష్ రెడ్డి ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందిందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై మృతురాలి తల్లి పెమిరెడ్డి కళావతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బైక్‌లు ఢీ - ఇద్దరికీ తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని గుర్రప్ప మాను, చిన్న కంబలూరు మెట్టమధ్య శుక్రవారం రెండు మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘటనలోఇద్దరు వ్యక్తులు తీవ్రంగ గాయపడ్డారు. గ్రామస్తులు వివరాల మేరకు.. శుక్రవారం నాడు సీతారామపురం గ్రామానికి చెందిన రామచంద్రుడు, పుల్లయ్య , అనేవారుబి. నాగిరెడ్డి పల్లె గ్రామంలో జరిగిన ఓ వివాహ వేడుకల్లో పాల్గొని ఇంటికి తిరిగి వెళుతున్న సమయంలో చిన్న కంబలూరు వైపు నుంచి రుద్రవరం వైపు వస్తున్న మోటార్ సైకిల్ ఎదురు ఎదురుగా ఢీకొనడంతో సీతారామ పురం గ్రామానికి చెందిన రామచంద్రుడు, పుల్లయ్య, తీవ్ర గాయాలు కాగా చిన్నకంబలూరు గ్రామానికి చెందిన,తలారి శ్రీనివాసులు, రాముడు, స్వల్పంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని రుద్రవరం 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తము నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.



హెూరాహెూరీగా వృషభ రాజులబండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండల కేంద్రం రుద్రవరంలోని బెస్త కాలనీలో శుక్రవారం వృషభ రాజుల బండలాగుడు పోటీలు హెూరాహెూరీగా జరిగాయి. శ్రీ అహెూబిల లక్ష్మీనరసింహస్వామి పారవేట ఉత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన బండలాగుడు పోటీలలో కడప, కర్నూలు ,నంద్యాల, జిల్లాలకు చెందిన 22 జతల వృషభరాజములు పాల్గొన్నాయి. తులముల ప్రకారము వెండి పథకాలను బహుమతిగా నిర్వాహకులు అందజేశారు. పోటీలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తండోపతండాలుగా వచ్చి తిలకించారు.

జగనన్న కాలనీని పరిశీలించిన ఎంపిడిఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలోని జగనన్న కాలనీని ఎంపిడిఒ వెంకటరమణ,ఇఒఆర్‌డి పుల్లయ్య శుక్రవారం పరిశీలించారు. ఇండ్ల నిర్మాణానికి నీటి సమస్యల ఉందని లబ్ధిదారులు ఎంపిడిఒ దృష్టకి తీసుకోచ్చారు. కాలనిలోని బోరు ద్వార నీటి సరఫర చేయలని సర్పంచు రాజేశ్వరికి సూచించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడారు. జగనన్న కాలనిలోని ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు నీటి సమస్యల రాకుండా చర్యలు తీసుకోవలని సంబందిత సిబ్బందికి ఆదేశించారు. ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయలని లబ్ధివారుకు సూచించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి వీరన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


రౌండ్ ట్యాంక్‌ను పరిశీలిస్తున్న అధికారులు


మాట్లాడుతున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏఎస్ఎల్ రెడ

మోటర్ వాహన చట్టాలను అతిక్రమిస్తే జరిమాన

ప్రజాశక్తి - పాములపాడు

నూతన సెంట్రల్ మోటర్ వాహన చట్టాలను అతిక్రమిస్తే జరిమానా ఉంటుందని ఆత్మకూర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎఎస్ఎల్ రెడ్డి తెలిపారు. ఆయన పాములపాడు మండల పరిధిలో వాహనాల తనిఖీ నిర్వహించి టాక్స్ కట్టని సరైన పత్రాలు లేని 9 వాహనాలకు జరిమానా విధించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు నూతన మోటార్ వాహన చట్టాలను అతిక్రమిస్తే జరిమానా ఉంటుందన్నారు. లైసెన్, హెల్మెట్, ఫోన్ మాట్లాడుతూ, త్రిబుల్ రైడింగ్ వాహనం నడిపితే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు రహదారి సూత్రాలు పాటించాలన్నారు .

ఓపెన్ ఇంటర్‌కు దరఖాస్తులు

పాణ్యం : ఓపెన్ ఇంటర్‌కు దరఖాస్తు చేసుకోవాలని పాణ్యం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పివి రామన్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి చేసుకున్న, ఇంటర్ పూర్తి కాకుండా మధ్యలో చదువు మానేసిన వారు ఈ నెల 27లోగా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని చెప్పారు.

ముగిసిన ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ


సమన్వయకర్త డాక్టర్ గంగన్నను సన్మానిస్తున్న దృశ్యం

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. సమన్వయకర్త డా.గంగన్న ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిబిరం ముగిసింది. వారం రోజులపాటు విద్యార్థులు శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేశారు. శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డా.శశికళ ఎగువ అహెూబిలం, దిగువ అహెూబిలంలో జరిగిన పనులను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకు న్నారు. చాలా బాగా చేశారని, వారం రోజులు ఇక్కడే ఉండి చేసిన విద్యార్థులను ప్రశంసించారు. మఠం ప్రతినిధి సంపత్ మాట్లాడుతూ విద్యార్థులు, ప్రోగ్రామ్ ఆఫీసర్ గంగన్న చాలా కష్ట జీవులని, ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలు ముందు ఇక్కడికి వచ్చి, దేవాలయం వారికి, సమాజానికి ఉపయోగపడేలా పనులు చేస్తూ, అందరి అభిమానాన్ని పొందుతున్నారన్నారు. విద్యార్థులు మంచి చదువులు చదివి తల్లి తండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం గంగన్నని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కె.డి.సి.సి.బ్యాంక్ డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ సల్లా మధు, నారాయణ, సీనియర్ విద్యార్థి సుబ్బయ్య, దేవాలయ సిబ్బంది,నరసింహ, శివ, సునీల్, నాగేంద్ర, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముల్లా సమియుద్దిన్ పుట్టినరోజు

ప్రజాశక్తి - చాగలమర్రి


అభిమానుల మధ్య కేక్ కోస్తున్నముల్లా సమియుద్దిన్

స్థానిక మహబూబ్ టాకీస్ ఆవరణములో టిడిపి ప్రధాన కార్యాలయంలో టిడిపి నాయకులు ఎంఎస్ అన్సర్ బాష అభిమానులు ఆధ్వర్యంలో యువ నాయకుడు ముల్లా సమియుద్దిన్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముల్లా సమియుద్దిన్ కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ముల్లా సమియుద్దిన్ మాట్లాడుతూ వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టిన అభిమానులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆశయ సాధనకు చేస్తామన్నారు. రాబోవు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కష్టపడి పని చేస్తూ యువతను ఉత్తేజపరుస్తూ టిడిపి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాష, నంద్యాల జిల్లా మైనార్టీ సెల్ నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, బీసీ సెల్ జిల్లా ఫోక్ పర్సన్ సల్ల నాగరాజు, టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నర్సింహులు, తెలుగు యువత అధ్యక్షులు మద్దూరు మహబూలాల్ ,మండల ప్రధాన కార్యదర్శి ఆలంసా గారి హనీఫ్, ప్రచార కార్యదర్శి ముల్లా గఫర్, మౌలాలి ,కొలిమి మాబు షరీఫ్ ,ముల్లా అజిముద్దీన్, నియోజకవర్గ మైనార్టీ నాయకులు జెట్టి నాగరాజు జెట్టి సుధాకర్ బషీర్, నాయకులు కాజా రసూల్ నాగూర్ చాంద్ బాషా ఖలీల్ ముల్లా రఫీ జిలేబి షరీఫ్ కాశినేని ఓబులేష్ కొలిమి హుస్సేన్ పీరా హుస్సేన్ భాష టైలర్ ఖాదర్ షబ్బీర్ జోసెఫ్ పాల్గొన్నారు.



కార్పొరేట్ల ఊడిగానికే కేంద్ర బడ్జెట్

5వ పేజీ తరువాయి..

ఆత్మకూర్ : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ముందర సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసు రత్నం, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల కార్యదర్శి నరసింహ నాయక్ లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు అండగా ఉన్న ఉపాధి హామీ పథకానికి ఈ బడ్జెట్‌లో భారీ కోతలు విధించారు. మున్సిపల్ పట్టణాలలో ఉపాధి హామీ పనులు చెప్పడతామన్నా ఊసే లేదన్నారు. రాష్ట్రం హక్కుల సాధనకోసం అన్ని వర్గాల ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ఏ. సురేంద్ర, డి. రామ్ నాయక్, షైక్ ఇస్మాయిల్, జి. నాగేశ్వరావు, మండల నాయకులు మాబాష, చందావారి వెంకటేశ్వర్లు, నాయకులు రవి,, మల్లయ్య, చాంద్, నవీన్, సద్దాం, గోర, రమణ, రవి, విజయ్, అశోక్, భాస్కర్, రమేష్, అలీ, చిన్ని, వలి, సీతారం నాయక్ తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైన బడ్జెట్ అని సిపిఎం జిల్లా నాయకులు రత్నమయ్య అన్నారు. మండల కేంద్రంలోని బండి ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఆత్మకూరు నంద్యాల రహదారి పైన కేంద్ర ప్రభుత్వం దృష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రత్నమయ్య, డేవిడ్ రాజు మాట్లాడారు. సిపిఎం నాయకులు మునుస్వామి, మధు, చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



ప్రశ్నించే గొంతులను శాసనమండలికి పంపాలి





5వ పేజీ తరువాయి..

పాములపాడు : ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రజా సంఘాల నాయకులు కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామన్న, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు హనుమంతు, కౌలు రైతు సంఘం నాయకులు మధు, మైనార్టీ సంఘం నాయకులు షర్ఫుద్దీన్ అలీ, వికలాంగుల సంఘం నాయకులు ప్రభాకర్‌లు కోరారు. శుక్రవారం నాడు ఎమ్మెల్సీ అభ్యర్థి గోడపత్రికను మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఎర్ర గూడూరు గ్రామంలో ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కొరకు ప్రచారం నిర్వహించారు. **వెలుగోడు :** డాక్టర్ పోతుల నాగరాజుని గెలిపించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రామదాసు, సిఐటియు మండల అధ్యక్షులు వాదం. నాగమోహన్, సిఐటియు నాయకులు నూరుల్లా, జి బాష వెలుగోడు మండలంలో ప్రచారం చేశారు. కరపత్రాలు పంపిణీ చేసి మెజారిటీతో గెలిపించాలన్నారు.

పదవులు కాదు.. ప్రజాసేవ ధ్యేయం : చల్లా శ్రీలక్ష్మి

ప్రజాశక్తి - అవుకు

పదవులు కాదు ముఖ్యం ప్రజాసేవకే అంకితం కావాలన్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయానికి అను గుణంగా నడుచుకోవడమే తన కర్తవ్యం అని జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి అన్నారు. శుక్రవారం అవుకు పట్టణంలోని చల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చల్లా కుటుంబానికి తాజా ఎమ్మెల్సీ పదవుల్లో స్థానాన్ని కేటాయించకపోవడంతో చల్ల అభిమానులు, కార్యకర్తలు ఒకింత ఆందోళనకు గురవుతున్నట్లు తనకు సమాచారం అందిందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని మనం ప్రతి ఒక్కరం గౌరవించాలని ఆయన ఏం చేసినా మన మంచి కోసమేనని అభిమానులకు ధైర్యం చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని భారీ స్థాయిలో గెలిపించుకొని మళ్లీ ఆయన ముఖ్యమంత్రి అయ్యేలా ప్రతి ఒక్కరం కష్టపడి పని చేయాలని తెలిపారు. 2019 ఎన్నికల తర్వాత మా కుటుంబంలో ఇద్దరికీ ఎమ్మెల్సీ పదవులను ఇచ్చినటువంటి ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి మేము ఎల్లవేళలా కట్టుబడి ఉంటామని తెలిపారు. ఆయన సైన్యంలో నేను కూడా ఒక సభ్యురాలి నేనని ప్రతి ఒక్కరము పోరాడి మళ్లీ ఆయనను ముఖ్యమంత్రి చేసుకునేంతవరకు కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు అభిమానులకు విజ్ఞప్తి చేశారు.

కష్టపడి పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు పదవులు వస్తాయని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో వైసీపీ యువజన జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికయిన గుండం నాగేశ్వర రెడ్డి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి వైసీపీ యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డిలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ గుండం నాగేశ్వరరెడ్డి ఎన్నో కష్ట ,నష్టాలు ఎదురైన కూడా పార్టీ కి వెన్నంటి వున్న రని తెలిపారు. గుండం నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూతన కష్టాన్ని గుర్తించి నేడు జిల్లా యువజన అధ్యక్షుడుగా ఎన్నిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి కోవెలకుంట్ల మండల అధ్యక్షుడు భీమిరెడ్డి ప్రతాపరెడ్డి, పసుపల గ్రామ సర్పంచ్ మోహన్ బాబు గౌడ్, బత్తులూరు పాడు అంబటి రవి రెడ్డి, సోషల్ మీడియా బనగానపల్లె నియోజకవర్గ కన్వీనర్ సాధుల శివశంకర్ రెడ్డి, పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి, కైపా ప్రతాపరెడ్డి, అప్పలాపురం అశోక్ రెడ్డి, బనగానపల్లె పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ కోనేటి దుర్గా, యాగంటి పల్లె శివరామిరెడ్డి, యనకండ్ల రాజశేఖర్ రెడ్డి , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలుపుతున్న గుండం నాగేశ్వర రెడ్డి

ఆదివారం మల్లన్న దర్శనం వేళల్లో మార్పులు

ప్రజాశక్తి - శ్రీశైలం

ఈనెల 26వ తేదీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధనుంజయ వై.చంద్రచూడ్ శ్రీశైల క్షేత్రాన్ని సందర్శించనున్న సందర్భంగా స్వామివారి దర్శన వేళల్లో మార్పులు చేస్తున్నట్లుగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న శుక్రవారం తెలిపారు. సూచించిన ఆలయ వేళలో మార్పులు గమనించి సహకరించవలసిందిగా భక్తులను కోరారు.

బండి ఆత్మకూరు భూములు రిసర్వే పనులు ప్రారంభం

బండి ఆత్మకూర్ : మండల కేంద్రమైన బండి ఆత్మకూరు గ్రామంలో భూములను రిసర్వే చేసేందుకు డ్రోన్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నట్లు వీఆర్వో ఏసు పాదం తెలిపారు. శుక్రవారం మండల సర్వేలతో కలిసి భూములను సర్వే చేసేందుకు డ్రోన్ ప్లాంట్లను పొలాలలో మార్క్ చేయడం ఎంపీడీవో కార్యాలయంలో మార్క్ చేశారు. ఈ సందర్భంగా వీఆర్వో ఎస్ పాదం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన భూముల సర్వే పథకం అమలు చేసేందుకు ప్రణాళికల సిద్ధం చేస్తున్నామని ప్రతి భూమిని సర్వే చేసి ఆన్లైన్లో పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.


పాయింట్లోను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

వైసిపి నేత స్వామి రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే గంగుల

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని మల్లె వేముల గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వైఎస్సార్ కాంగ్రెస్ నాయకుడు స్వామి రెడ్డిని శుక్రవారం ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పరామర్శించారు. స్వామి రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట వైయస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్ , మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, డాబా మనోహర్ రెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గంగుల

భవిత పాఠశాలకు విరాళం

ప్రజాశక్తి - పగిడ్యాల

భవిత పాఠశాలకు ప్రతేక అవసరాల పిల్లల కోసం పళ్ళే ప్రియాంక సమితి వారి సహకరంతో రూ 10 వేల విలుగాల స్టీల్ సమానులను, ఆఫీస్ టేబుల్‌ను విరాలంగా ఎంఇఒ సుభాన్ చేతుల మిదుగా శుక్రవారం అందజేశారు. ఈసంరద్బంగా ఎంఇఒ మాట్లాడారు. ప్రతేక అవసరాల పిల్లలకు సేవచేయడం ఎంతో అభినందనియమన్నారు. పళ్ళే ప్రియాంక సేవ సమితి వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు చంద్రశేఖర్‌బాబు,ఐఇఆర్‌టి రామకృష్ణ, అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.



27న వాహనాల వేలం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్లో ఈనెల 27వ తేదీన ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలను వేలం నిర్వహించడం జరుగుతుందని సెబ్ సీఐచంద్రమణి తెలిపారు. స్థానిక ఎక్సైజ్ స్టేషన్లో శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలను బహిరంగ వేలం వేస్తున్నట్టు ఆమె తెలిపారు. వేలం పాటలో పాల్గొన్నవారు రూ. 300 డిపాజిట్ చెల్లించి పాల్గొనాలన్నారు. వేలం పాటలో వాహనం దక్కించుకు న్న వారు ప్రభుత్వ నిబంధనల మేరకు జిఎస్టిని అదనంగా చెల్లించాలన్నారు. ఆసక్తి గలవారు స్థానిక సెబ్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు..